

KADILIMCHE VAARTHA Telugu daily

కదిలించే వార్త

తెలుగు దినపత్రిక

TV6 NATIONAL NEWS CHANNEL

బ్యూరో చీఫ్ జోడు రమేష్ కుమార్, కడప జిల్లా, అన్నమయ్య జిల్లా సంపుటి : 11 సంచిక : 230 గురువారం 20 ఆగస్టు 2026 పేజీలు 8 వెల : 05

Published From Kadapa : Circulated at | Ananthapuram | Tirupati | Vishakapatnam | Tadepalligudem | Guntur | Kurnool | Nellore | Srikakulam | Rajamahendravaram | Vijayawada | Ongole | Chittore | Khammam | Hyderabad | Mahabubnagar



జెన్ జీపై మోదీ సర్కార్

# ఫోకస్

- ప్రతి రోజూ ఓ యూనివర్సిటీకి ఒక కేంద్ర మంత్రి!
- నీట్ పేపర్ లీక్ నిరసనల నేపథ్యంలో కేంద్రం కీలక నిర్ణయం
- వన్ డే వన్ యూనివర్సిటీ పేరుతో సరికొత్త మాస్ అవుట్‌రీచ్ ప్రోగ్రామ్‌కు ప్లాన్
- యువత సవాళ్లు, ఆకాంక్షల్ని నేరుగా తెలుసుకోనున్న మోదీ ప్రభుత్వం

వైఎస్సార్సీపీ హయాంలో గ్రూప్-1 నిర్వహణ

# అతిపెద్ద స్కామ్



- డ్రైవర్లు, ప్లంబర్లతో పేపర్లు దిద్దించారు: చంద్రబాబు
- గ్రూప్-1 నియామకాల్లో భయంకరమైన అక్రమాలు జరిగాయి
- అభ్యర్థుల ప్రతిభ చూసి ఉద్యోగాలు ఇవ్వలేదు
- వైఎస్సార్సీపీ హయాంలో వ్యవస్థలపై నమ్మకం కోల్పోయేలా ప్రవర్తించారు
- గ్రూప్-1 అక్రమాలపై శాసనసభలో ధ్వజమెత్తిన చంద్రబాబు
- ఎవాల్యుయేషన్ చేసిన 66 మంది అనర్హులే

**అమరావతి**

వైఎస్సార్సీపీ హయాంలో జరిగిన గ్రూప్-1 పరీక్ష ల్లో అడుగడునా అక్రమాలే జరిగాయని సీఎం చంద్రబాబు ధ్వజమెత్తారు. పేపర్లు దిద్దే బాధ్యతలు ప్రైవేట్ ఏజెన్సీలకు ఇచ్చి విద్యార్థుల జీవితాలతో ఆటలాడుకున్నారని మండిపడ్డారు. తప్పుడు అఫిడవిట్లు సమర్పించి కోర్టునే బురిడీ కొట్టించే యత్నం చేశారని విమర్శించారు. గత హయాంలో జరిగిన గ్రూప్-1 అవకతవకలపై అసెంబ్లీ వేది కగా సీఎం చంద్రబాబు పవర్ పాయింట్ ప్రజెం టేషన్ ఇచ్చారు. అభ్యర్థుల ప్రతిభ చూసి ఉద్యో గాలు ఇవ్వలేదు : "గ్రూప్-1పై నివేదికలు చూస్తే భయంకరమైన పరిస్థితులు కనిపిస్తున్నాయి. ఏపీపీఎస్సీ నియమాలు, నిబంధనలను పూర్తిగా ఉల్లంఘించారు. పేపర్లు దిద్దే బాధ్యతలను ప్రైవేట్ ఏజెన్సీలకు ఇవ్వడమే తప్పు. - మిగతా3లో



## మోదీ ప్రభుత్వం యువత భవిష్యత్తును దెబ్బతీస్తోంది

- విద్యార్థుల భవిష్యత్తును మోదీ సర్కార్ నాశనం చేసింది
- యువత కోసం కొత్త రోడ్‌మ్యాప్ కావాలి
- మల్లికార్జున ఖర్గే తీవ్ర విమర్శలు



## సరుకు రవాణాకు భారీ ఊతం

- రూ.9,450 కోట్లతో 4 రైల్వే మల్టీట్రాకింగ్ ప్రాజెక్టులకు కేంద్ర క్యాబినెట్ ఆమోదం
- 4 రైల్వే మల్టీట్రాకింగ్ ప్రాజెక్టులకు కేంద్ర క్యాబినెట్ గ్రీన్ సిగ్నల్
- బంగాల్, ఒడిశా, ఆంధ్రప్రదేశ్, తమిళనాడులో 410 కి.మీ. మేర అదనపు రైల్వే లైన్లు

త్వరలో 100 పురపాలక సంఘాలకు

# ఎన్నికలు

- బీసీలకు 33.33 శాతం రిజర్వేషన్లు
- బీసీలకు 33.33 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలన్న కూటమి ప్రభుత్వం
- రాష్ట్రంలోని 123 పురపాలక సంఘాలకు గానూ 100 చోట్ల జరగనున్న ఎన్నికలు
- ఉత్తర్వులు జారీ చేసిన పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి




**అమరావతి**

స్థానిక ఎన్నికల్లో బీసీలకు 33.33 శాతం రిజర్వేషన్లను యథాతథంగా అమలు చేయాలని కూటమి ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ మేరకు రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి ఎా. సురేశ్ కుమార్ ఉత్వర్వులు జారీ చేశారు. పురపాలక శాఖ కమిషనర్ ప్రభుత్వానికి సమర్పించిన నివేదిక ప్రకారం, రాష్ట్రంలోని మొత్తం 123 పురపాలక సంఘాలకు గానూ 100 చోట్ల త్వరలో ఎన్నికలు జరగనున్నాయి. ఇప్పటికే ఐదేళ్ల పదవీకాలం ముగిసిన 87 పురపాలక సంఘాల్లో ఎన్నికలు నిర్వహించనున్నారు. ఈ ఏడాది నవంబర్ నాటికి పదవీకాలం పూర్తి చేసుకోనున్న మరో 13 చోట్ల ఎన్నికలు జరగనున్నాయి. న్యాయపరమైన సమస్యల కారణంగా 23 పురపాలక సంఘాల్లో ఎన్నికలు సాధ్యపడవని ప్రభుత్వం స్పష్టం చేసింది. సుప్రీం కోర్టు తీర్పును పరిగణనలోకి తీసుకుని, వెనుకబడిన తరగతులకు మున్సిపల్ ఎన్నికల్లో రిజర్వేషన్లు ఖరారు - మిగతా3లో



## 2027 ఎన్నికలే లక్ష్యం

- బ్రాహ్మణులను ఆకట్టుకునే పనిలో మాయావతి!
- 2027 యూపీ ఎన్నికలే లక్ష్యంగా బీఎస్పీ వ్యూహరచన
- గతంలో అధికారం తెచ్చిపెట్టిన దళిత-బ్రాహ్మణ ఫార్ములాపై ఫోకస్
- కీలక నేత సతీశ్ చంద్ర మిశ్రాకు పెరిగిన బాధ్యతలు
- ఇటీవలి ఎన్నికల్లో ఘోర పరాభవం నుంచి కోలుకునే ప్రయత్నం

వెలిగొండ నిర్వాసితుల

## త్యాగాలను ప్రభుత్వం ఎప్పటికీ మరచిపోదు




- వెలిగొండ నిర్వాసితులకు పరిహారం చెక్ అందజేసిన సీఎం చంద్రబాబు
- రూ.200కోట్ల మేర నిర్వాసితులకు పరిహారం చెల్లించిన సీఎం
- చంద్రబాబు అన్ని సౌకర్యాలు కల్పించారన్న నిర్వాసితులు

**అమరావతి**

వెలిగొండ ప్రాజెక్టు ప్రారంభానికి కౌంట్‌డౌన్ మొదలైన వేళ నిర్వాసితులకు ప్రభుత్వం భారీ ఊరట కల్పించింది. ఇవాళ మరో రూ.200 కోట్ల పరిహారాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు స్వయంగా నిర్వాసిత కుటుంబాలకు అందజేశారు. ఇప్పటికే ఓటీఎస్ కింద 2557 కుటుంబాలకు - మిగతా3లో



## పీఎం కేర్స్ నిధులతో పాఠశాలలను అభివృద్ధి చేయాలి

- పీఎం కేర్స్ నిధులపై అభిజీత్ దీప్కే కీలక వ్యాఖ్యలు
- ఆ నిధులతో వెయ్యికి పైగా హైటెక్ మోడల్ స్కూళ్లు నిర్మించొచ్చన్న సీజేపీ వ్యవస్థాపకుడు
- కనీస సదుపాయాల కోసం దేశంలోని పిల్లలు ఎదురుచూస్తున్నారు

# వైఎస్సార్సీపీ హయాంలో గ్రూప్-1 నిర్వహణ అతిపెద్ద స్కామ్

-మొదటిపేజీ తరువాయి

ఏపీపీఎస్సీ ఛైర్మన్ ఆమోదం లేకుండా ఏ పనీ చేయకూడదు. పేపర్లు దిద్దడంలో ప్రతి దశలోనూ నిబంధనలు ఉల్లంఘించారు. యూనివర్సిటీ ప్రొఫెసర్లు చేయాల్సిన పనిని కార్మికులతో చేయించారు. ఈ మెయిల్, గూగుల్ డ్రైవ్, వాట్సప్‌లో వివరాలు షేర్ చేసుకున్నారు. ఇష్టానుసారంగా పేపర్లు దిద్దే అధికారం వీరికి ఎవరిచ్చారు మార్కులు తగ్గించడం, పెంచడం ఇష్టం వచ్చినట్లు చేశారు. సీఎం ఇంటెలిజెన్స్ ఆఫీసర్‌కు సెక్రటరీ పోస్టు ఇచ్చారు. ఏపీపీఎస్సీ ఛైర్మన్‌ను కట్టడి చేశారు. అభ్యర్థుల ప్రతిభ చూసి ఉద్యోగాలు ఇవ్వలేదు. వ్యవస్థలపై నమ్మకం కోల్పోయేలా ప్రవర్తించారు" అని సీఎం చంద్రబాబు అసెంబ్లీ వేదికగా ధ్వజమెత్తారు. "తొలుత హైదరాబాద్‌లో, రెండోసారి హాయ్‌లాండ్‌లో పేపర్లు దిద్దించారు. హైదరాబాద్‌లో ఎవాల్యుయేషన్ చేసిన వారిలో 25 మంది అనర్హులు. హాయ్‌లాండ్‌లో ఎవాల్యుయేషన్ చేసిన 66 మందీ అనర్హులే. మాన్యువల్ ఎవాల్యుయేషన్ జరగాలి, డిజిటల్ మూల్యాంకనం వద్దని హైకోర్టు చెప్పింది. భవన నిర్మాణ కార్మికులు, డ్రైవర్లు, ప్లంబర్లతో పేపర్లు దిద్దించారు. ఫ్రీలాన్సర్ మహంకాళి రఘురామ్‌ను నియమించారు. 166 మందిలో 50 మంది డిగ్రీ లెక్చరర్లను వినియోగించారు. గ్రూప్-1 జవాబు పత్రాల్లో ఫ్లూయిడ్‌తో తప్పులు దిద్దకూడదు. కానీ 55 చోట్ల తప్పులు సరిచేశారు. 49వేల డూప్లికేట్ ఓఎంఆర్ స్లిప్పులు ప్రింట్ చేశారు. గ్రూప్-1 పరీక్షలు రాసిన లెక్చరర్‌ను కూడా పేపర్లు దిద్దేందుకు పిలిచారు. కోర్టులను పక్కదారి పట్టించేందుకు అధికారులతో తప్పుడు అఫిడవిట్లు వేయించారు. ఖర్చుల కోసం రూ.1.14 కోట్లు ఇచ్చామని పేర్కొన్నారు. హైకోర్టు ఆదేశాలతో సిట్ ఏర్పాటైంది.

వైఎస్సార్సీపీ హయాంలో గ్రూప్-1 నిర్వహణ అతిపెద్ద స్కామ్. ఇలాంటి తప్పులు చేయాలంటే భయపడేలా శిక్షలు ఉండాలి. ఎవరైనా ప్రతిభకు పట్టం కట్టాలి, పైరవీలకు దూరంగా ఉండాలి. ఇలాంటి తప్పులు ఎందుకు చేశారో సమాధానం చెప్పాలి. చేసింది సరైనదే అని చెప్పే దమ్ము, ధైర్యం వైఎస్సార్సీపీ నేతలకు ఉందా? ఇలాంటి అక్రమాలకు పాల్పడితే ప్రతిభావంతులు నష్టపోతారు. తప్పు చేసిన వారిని శిక్షించే బాధ్యత మనందరిదీ" అని సీఎం చంద్రబాబు అన్నారు. "వైఎస్సార్సీపీ హయాంలో గ్రూప్-1 నిర్వహణ అతిపెద్ద స్కామ్. ఇలాంటి తప్పులు



చేయాలంటే భయపడేలా శిక్షలు ఉండాలి. తప్పు చేసిన వారిని శిక్షించే బాధ్యత మనందరిదీ. ఇలాంటి పనులు చేస్తే ప్రతిభావంతులైన పిల్లలు నష్టపోతారు. వ్యవస్థలు సరిగా పనిచేస్తే ఎవరూ తప్పు చేయలేరు. ఎవరైనా ప్రతిభకు పట్టం కట్టాలి, పైరవీలకు దూరంగా ఉండాలి. ఇంతకంటే నేరాలు, ఘోరాలు వేరే ఉంటాయా. ఇలాంటి తప్పులు ఎందుకు చేశారో సమాధానం చెప్పాలి. మీరు చేసింది సరైందే అని చెప్పే దమ్ము, ధైర్యం ఉందా?

### మామూలుగా అరెస్ట్ చేస్తే సరిపోదు

వ్యక్తుల కంటే వ్యవస్థలు ముఖ్యమన్న చంద్రబాబు ఈ కుంభకోణంలో భాగస్వాములైన వారిని మామూలుగా అరెస్ట్ చేస్తే సరిపోదనీ అభిప్రాయపడ్డారు. 'భవిష్యత్తులో తప్పులు చేయాలంటే భయపడేలా శిక్షలు విధిస్తాం. నాటి ప్రభుత్వంలో ఇంటెలిజెన్స్ చీఫ్?గా వ్యవహరించిన వ్యక్తే ఇంతటి దారుణాలకు పాల్పడ్డారు. వ్యవస్థలను భ్రష్టు పట్టించారు. ఏపీపీఎస్సీని ప్రక్షాళన చేస్తాం. తిరిగి ఇలాంటి ఘటనలు జరగకుండా చర్యలు తీసుకుంటాం. యువత ప్రతిభను గుర్తించి, వారి భవిష్యత్తుకు అండగా ఉంటాం' అని చంద్రబాబు అన్నారు.

### రాష్ట్రానికి చెందిన విద్యార్థులే ఎక్కువ

టెక్నాలజీలో జాతీయ స్థాయిలోనే ఏపీ పిల్లలు ముందంజలో ఉంటారనీ, చీఁజుూ పరీక్షల కోసం మన రాష్ట్రానికి చెందిన విద్యార్థులే ఎక్కువ మంది ఉన్నారని సీఎం చంద్రబాబు గుర్తుచేశారు. ఎన్నికల్లో ఓటేయడంతో ఆగకుండా ప్రజా చైతన్యంతో వ్యవహరిస్తున్నారనీ, అధికారం ఇస్తే దోచుకుంటాం, పెత్తనం చేస్తామని అధికారం లేకుంటే రోడ్ల మీద పడి అరాచకం చేస్తామనడం ప్రజాస్వామ్యం కాదన్నారు. అడ్డగోలుగా వ్యవహరించే ఇలాంటి వ్యక్తులను ప్రజా చైతన్యంతో రాజకీయాలకు దూరంగా పెట్టగలం అన్నారు. 2024 ఎన్నికల్లో ఆ ప్రజా చైతన్యాన్నే ఓటర్లు చూపించారు. రాష్ట్రాన్ని పునర్ నిర్మిస్తామని నేను, పవన్ కల్యాణ్ చెబితే ప్రజలు నమ్మి ఓట్లేశారు, అద్భుతమైన తీర్పు ఇచ్చారని తెలిపారు. ప్రజాస్వామ్యంలో ఎన్నికల్లో డబ్బులు ఖర్చు పెట్టే సంస్కృతి పోవాలన్నారు. అప్పుడే ఇలాంటి దరిద్రాలన్నీ పోతాయన్నారు. అప్పుడే ఇలాంటి వారు రాజకీయాల్లోకి దూరంగా ఉంటారనీ చంద్రబాబు అభిప్రాయపడ్డారు.

### స్పీకర్ అయ్యన్నపాత్రుడు తీవ్ర ఆవేదన లి

గ్రూప్-1 పరీక్షల్లో జరిగిన అవకతవకలపై శాసనసభలో చర్చ సందర్భంగా స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి సమాధానం ఇవ్వడానికి ముందు ఆయన మాట్లాడుతూ, తాను స్పీకర్ స్థానంలో ఉండి కాకుండా ఈ సభలోని ఒక శాసనసభ్యుడిగా తన మనసులోని మాటను చెబుతున్నానని పేర్కొన్నారు. గతంలో గ్రూప్-1 అక్రమాలపై వార్తాపత్రికలు, టీవీల్లో కథనాలు చూసినప్పటికీ వాటి తీవ్రతను ఇంతగా ఊహించలేదని, అయితే ఇప్పుడు సభలో ప్రదర్శించిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ చూశాక అభ్యర్థులకు ఎంతటి ఘోరమైన అన్యాయం జరిగిందో కళ్లకు కట్టినట్లయిందని స్పష్టం చేశారు. ఇంతటి తీవ్రమైన వ్యవహారంలో ప్రభుత్వం ఏమాత్రం మెతక వైఖరి ప్రదర్శించకూడదని స్పీకర్ తేల్చి చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సాధారణంగా ఎవరినీ నొప్పించని స్వభావం కలవారే అయినప్పటికీ, నిరుద్యోగుల జీవితాలతో ముడిపడిన ఈ వ్యవహారంలో మాత్రం నిందితులపై ఉక్కుపాదం మోపాల్సిందేనని అన్నారు. భవిష్యత్తులో ఇలాంటి అక్రమాలకు పాల్పడాలంటేనే ఎవరైనా భయపడేలా కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. రాష్ట్రంలో ఇకపై ఇలాంటి తప్పుడు పనులు ఎక్కడా పునరావృతం కాకుండా చూడాలని, అందుకు ఇక్కడి నుంచే పటిష్టమైన చర్యలకు శ్రీకారం చుట్టాలని ముఖ్యమంత్రిని, సభను కోరారు.

# త్వరలో 100 పురపాలక సంఘాలకు ఎన్నికలు

-మొదటిపేజీ తరువాయి

చేశారు. ఎన్నికల నిర్వహణకు అవసరమైన ఓటర్ల జాబితా తయారీ, వార్డుల విభజన, రిజర్వేషన్ల ఖరారు వంటి చట్టపరమైన ప్రక్రియలను పూర్తి చేయాలని ప్రభుత్వం అధికారులను ఆదేశించింది.

### త్వరలో స్థానిక సంస్థల ఎన్నికల కోలాహలం

రాష్ట్రంలో త్వరలో స్థానిక సంస్థల ఎన్నికల కోలాహలం మొదలుకానుంది. ఎన్నికల ఏర్పాట్లపై రాష్ట్ర ఎన్నికల సంఘం కసరత్తు ముమ్మరం చేసింది. అందులో భాగంగా నేడు రాష్ట్ర ఎన్నికల సంఘం కార్యాలయంలో కీలక సమావేశం నిర్వహించింది. స్థానిక సంస్థల ఎన్నికల ఏర్పాట్లపై కలెక్టర్లతో ముందస్తు సమీక్ష చేశామని, ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఒక్కో ప్రక్రియ పూర్తి చేసుకుంటూ వెళ్తున్నామని రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ అనిల్ చంద్ర పునేఠా వెల్లడించారు. విజయవాడలోని రాష్ట్ర ఎన్నికల సంఘం కార్యాలయంలో పలు జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఇప్పటికే సంబంధిత శాఖల కమిషనర్లకు సమాచారం ఇచ్చామని ప్రోటోకాల్ ప్రకారం ఏయే కార్యక్రమాలు చేయాలి అన్న దానిపై సమీక్షించినట్లు పునేఠా తెలిపారు. రాష్ట్ర, జిల్లా స్థాయిలో చేయాల్సిన ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్లతో సమీక్ష జరిపినట్లు పునేఠా వివరించారు. ఓటర్ల జాబితా ప్రదర్శన ఆగస్టు 17తో పూర్తైందని చెప్పారు.

### పురపాలక, పంచాయతీరాజ్ శాఖలు గ్రీన్‌సిగ్నల్

రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు అధికార యంత్రాంగం సన్నద్ధమవుతోంది. ఇప్పటికే 87 పుర, నగరపాలికలతో పాటు 13,341 గ్రామ పంచాయతీల్లో ఎన్నికల నిర్వహణకు సిద్ధంగా ఉన్నట్లు రాష్ట్ర పురపాలక, పంచాయతీరాజ్ శాఖలు స్పష్టం చేశాయి. ఎన్నికల సన్నద్ధతపై రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్ చంద్ర పునేఠా నిర్వహించిన ఉన్నతస్థాయి సమావేశంలో ఈ మేరకు రెండు శాఖలు వేర్వేరుగా నివేదికలు సమర్పించాయి. డివిజన్లు, వార్డుల పునర్విభజనపై కోర్టులో ఉన్న కేసులు పరిష్కారమైతే 87 పుర, నగరపాలక సంస్థలు, నగర పంచాయతీల్లో ఎన్నికల ప్రక్రియను వెంటనే ప్రారంభించేందుకు సిద్ధంగా ఉన్నట్లు పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ స్పష్టం చేసింది. కోర్టు తీర్పు ప్రభుత్వానికి అనుకూలంగా వచ్చిన 20 రోజుల్లోనే




వంద చోట్లా పునర్విభజన ప్రక్రియను పూర్తి చేస్తామని వెల్లడించింది.

### మార్చితోనే పాలకవర్గాల పదవీకాలం పూర్తి

2021లో ఎన్నికలు జరిగిన 100 పుర, నగరపాలక సంస్థల్లో 87 చోట్ల ఈ ఏడాది మార్చితోనే పాలకవర్గాల పదవీకాలం ముగిసింది. మరో 13 చోట్ల నవంబరు 22తో ముగియనుంది. సమీప గ్రామ పంచాయతీలను విలీనం చేసే చట్టం-5పై దాఖలైన పిటిషన్లతో గతంలో 23 చోట్ల ఎన్నికలు నిలిచిపోయాయి. అయితే వీటిలో మంగళగిరి-తాడేపల్లి, శ్రీకాళహస్తి, కావలి, అల్లూరుకి సంబంధించిన కేసులు ఇటీవల ఉపసంహరించుకున్నట్లు సమాచారం. మిగిలిన కేసుల పరిష్కారంపైనా వేగంగా చర్యలు తీసుకుంటున్నట్లు పురపాలక శాఖ ఎస్ఈసీకి నివేదించింది.

### పంచాయతీరాజ్ శాఖ గ్రీన్ సిగ్నల్

రాష్ట్రవ్యాప్తంగా 13,341 గ్రామ పంచాయతీల్లో ఎన్నికల నిర్వహణకు పంచాయతీరాజ్ శాఖ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. కోర్టు కేసులు, ఇతర కారణాలతో దాదాపు వంద పంచాయతీల్లో మినహా, మిగిలిన చోట్ల ఎన్నికలు నిర్వహించవచ్చని ఎస్ఈసీకి స్పష్టం చేసింది. దీనికోసం ఇప్పటికే వార్డుల వారీగా ఓటర్ల తుది జాబితాలు ప్రచురించి, ఏర్పాట్లు ముమ్మరం చేసినట్లు నివేదికలో వివరించింది. 2021 ఎన్నికల సమయంలో విలీనం వివాదాలతో హైకోర్టులో కేసులు దాఖలు కావడంతో అప్పట్లో 354 పంచాయతీల్లో ఎన్నికలు ఆగిపోయాయి. వాటిలో కొన్ని కేసులు ఇప్పటికే పరిష్కారం కాగా, మరికొన్ని ఇంకా పెండింగ్‌లో ఉన్నట్లు పంచాయతీరాజ్ శాఖ తెలిపింది. ఏదిఏమైనా న్యాయపరమైన చిక్కులు తొలిగితే రాష్ట్రంలో అతి త్వరలోనే స్థానిక సమరం ఖాయంగా కనిపిస్తోంది.

### వెంటనే షెడ్యూల్ విడుదల

స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై రాష్ట్ర ఎన్నికల సంఘం కసరత్తు ముమ్మరం చేసింది. ప్రభుత్వ శాఖల సన్నద్ధతపై నివేదికలు అందడంతో, కోర్టు కేసుల అడ్డంకులు తొలగిన వెంటనే షెడ్యూల్ విడుదల చేసే అవకాశం కనిపిస్తోంది.

# బలపడుతున్న అనుమానాలు... పవన్ గైర్హాజరుపై సోషల్ మీడియా

**విజయవాడ :** ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఇటీవలి కాలంలో కొన్ని కీలక ప్రభుత్వ కార్యక్రమాలకు హాజరుకాకపోవడం, టీడీపీ-జనసేన సోషల్ మీడియా గ్రూపుల మధ్య నడుస్తున్న సైలెంట్ వార్ రాజకీయ వర్గాల్లో పెద్ద ఎత్తున చర్చకు దారితీస్తున్నాయి. ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఇటీవలి కాలంలో కొన్ని కీలక ప్రభుత్వ కార్యక్రమాలకు హాజరుకాకపోవడం, టీడీపీ-జనసేన సోషల్ మీడియా గ్రూపుల మధ్య నడుస్తున్న సైలెంట్ వార్ రాజకీయ వర్గాల్లో పెద్ద ఎత్తున చర్చకు దారితీస్తున్నాయి. పవన్ కల్యాణ్ కేబినెట్ సమావేశం, సీడ్ యాక్సెస్ రోడ్ ప్రారంభోత్సవం , రాజ్‌భవన్‌లో గవర్నర్ ఏర్పాటు చేసిన ఎట్ హోమ్ కార్యక్రమానికి దూరంగా ఉండటాన్ని వైఎస్సార్‌సీపీ పెద్ద ఎత్తున హైలైట్ చేసే ప్రయత్నం చేసింది. కూటమిలో విభేదాలు మొదలయ్యాయని ప్రచారం ప్రారంభించింది అగ్రనాయకులు చంద్రబాబు నాయుడు, పవన్ కల్యాణ్ పరస్పర గౌరవంతోనే ముందుకు సాగుతున్నప్పటికీ.. సోషల్ మీడియా వేదికగా కిందిస్థాయి కార్యకర్తలు, సానుభూతి పరుల మధ్య వివాదాలు ముదురుతుండటం ప్రతికూల అంశంగా మారింది. స్థానిక నియోజకవర్గాల్లో ప్రాధాన్యత, పనుల కేటాయింపులు, పోస్టింగ్స్ విషయంలో టీడీపీ-జనసేన శ్రేణుల మధ్య అసంతృప్తులు కనిపిస్తున్నాయి. ఒకరినొకరు టార్గెట్ చేసుకుంటూ పోస్టులు పెట్టుకోవడం ప్రత్యర్థులకు మంచి ఆయుధంగా మారుతోంది. అయితే ఈ సోషల్ మీడియా రచ్చను అరికట్టేందుకు ఇప్పటికే ఇరు పార్టీల అధినాయకత్వాలు హెచ్చరికలు జారీ చేస్తూ పరిస్థితిని కంట్రోల్ చేసే ప్రయత్నం చేస్తున్నాయి.వైసీపీ శ్రేణులు కూటమి దెబ్బతిందని ఎంత ప్రచారం చేస్తున్నప్పటికీ, సాధారణ ప్రజల్లో గానీ, ఓటర్లలో గానీ ఈ కథనాలపై విశ్వసనీయత కనిపించడం లేదు. 2024 ఎన్నికల్లో వచ్చిన భారీ విజయం కూటమి పునాది ఎంత బలంగా ఉందో స్పష్టం చేసింది. ప్రభుత్వపరంగా కీలక నిర్ణయాలు, సంక్షేమ పథకాల అమలు, అమరావతి పునర్నిర్మాణం వంటి ప్రతిష్టాత్మక అంశాల్లో చంద్రబాబు-పవన్ కల్యాణ్ ఇద్దరూ ఒకే మాటపై నడుస్తున్నారు. కాబట్టి కొన్ని చిన్న చిన్న గైర్హాజరులు , సోషల్ మీడియా పోస్టుల ఆధారంగా కూటమి బంధం బలహీనపడిందని వారు ఆనందపడే ప్రయత్నం చేస్తోంది. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలు కూటమికి అసలైన సవాలుగా మారనున్నాయి. అసెంబ్లీ ఎన్నికల విజయాన్ని క్షేత్రస్థాయిలో నిలబెట్టుకోవాలంటే టీడీపీ, జనసేన, బీజేపీ శ్రేణుల మధ్య సంపూర్ణ సమన్వయం అవసరం. గ్రామ స్థాయిలో స్థానాల సర్దుబాటు, నామినేషన్ల ఖరారు విషయంలో ఇరు పార్టీల మధ్య ఎలాంటి ఘర్షణ వాతావరణం రాకుండా చూసుకోవడమే అధినేతలకున్న పెద్ద టాస్క్. కింది స్థాయి క్యాడర్‌ను ఒకే వేదికపైకి తెచ్చి పోటీకి దించగలిగితే కూటమి తిరుగులేని ఆధిపత్యాన్ని ప్రదర్శించవచ్చు. పవన్ కల్యాణ్ గైర్హాజరుపై వస్తున్న ఊహాగానాలకు తెరపడాలంటే ఇరు పార్టీలు మరింత వ్యూహాత్మకంగా వ్యవహరించాల్సి ఉంది.

## వెలిగొండ నిర్వాసితుల త్యాగాలను ప్రభుత్వం ఎప్పటికీ మరచిపోదు

-మొదటిపేజీ తరువాయి

రూ.318 కోట్లు చెల్లించగా, తాజాగా మరో 1600 కుటుంబాలకు రూ.200 కోట్ల చెక్కులు అందాయి. దీంతో 4157 నిర్వాసిత కుటుంబాలకు ఇప్పటివరకు రూ.518 కోట్ల పరిహారం అందించినట్లైంది. త్యాగం చేసిన నిర్వాసితులకు అండగా నిలవడమే తమ సర్కార్ ధ్యేయమని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. వెలిగొండ కోసం భూములు, ఇళ్లు కోల్పోయిన కుటుంబాలకు పరిహారం అందిస్తూ ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటున్నామని చెప్పారు. ఇప్పటివరకు రూ.518 కోట్లు పరిహారం చెల్లించామని, మిగిలిన మొత్తాన్ని కూడా త్వరలో విడుదల చేస్తామని హామీ ఇచ్చారు. మంచి చేసే ప్రభుత్వాలను ప్రజలు గుర్తించాలని, నిర్వాసితుల త్యాగాలను ప్రభుత్వం ఎప్పటికీ మరచిపోదని చంద్రబాబు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా వెలిగొండ నిర్వాసితులు చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపారు. 30 ఏళ్ల కల నెరవేరిందని సంతోషం వ్యక్తం చేశారు. మరోవైపు సొంత ఇళ్లు నిర్మించుకున్న కుటుంబాలకు పరిహారం అందించడంతోపాటు పునరావాస కాలనీల్లో మౌలిక వసతులపై సర్కార్ దృష్టి సారించింది. మొత్తం ఏడు ఆర్అండ్ఆర్ కాలనీల్లో వసతుల కల్పన చేపట్టగా పనులు దాదాపు పూర్తయ్యాయి. దీంతో నిర్వాసిత కుటుంబాలు పునరావాస కాలనీలకు తరలివెళ్తున్నాయి. అనంతరం అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద మాట్లాడిన వెలిగొండ నిర్వాసితులతో కలిసి నేతలు మాట్లాడారు. వెలిగొండ నిర్వాసితులకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో ప్రభుత్వం వెనక్కి తగ్గదని నేతలు స్పష్టం చేశారు. మిగిలిన రూ.400 కోట్ల పరిహారాన్ని కూడా త్వరలో చెల్లిస్తామని చెప్పారు. ఈ నెలలోనే నల్లమల సాగర్‌కు నీరందిస్తామని తెలిపారు. పూర్తికాని వెలిగొండ ప్రాజెక్టు పూర్తైనట్లు జగన్ జాతికి అంకితం చేయడం ప్రపంచంలో ఎనిమిదవ వింతని జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు మండిపడ్డారు. 'కూటమి ప్రభుత్వం ఈ ప్రాజెక్టు పనులను ఓ క్రమపద్ధతిలో పూర్తి చేసింది. నిర్వాసితులకు రూ.900 కోట్ల పరిహారం చెల్లింపులో వైఎస్ జగన్? పైసా కూడా చెల్లించలేదు. వెలిగొండ పనులు పూర్తి చేయడం ఎంత ముఖ్యమో నిర్వాసితులు కూడా అంతే ముఖ్యం. నిర్వాసితులకు సంబంధించిన ఏడు కాలనీల్లో నాలుగు కాలనీల్లో 100 శాతం మౌలిక వసతులు పూర్తయ్యాయి. మిగిలిన మూడు కాలనీల్లో పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేస్తామని' నిమ్మల రామానాయుడు వెల్లడించారు.

వెలిగొండ విషయంలో గత ప్రభుత్వం నిర్వాసితులను, రైతులను తీవ్రంగా మోసం చేసిందని మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి ఆరోపించారు. పూర్తికాని ప్రాజెక్టును పూర్తైనట్లు ప్రకటించి జాతికి అంకితం చేసిన ఘనత వైఎస్సార్సీపీకే దక్కుతుందని విమర్శించారు. ఈ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేసిన చంద్రబాబే తిరిగి దీన్ని ప్రారంభిస్తున్నారని చెప్పారు. నిర్వాసితులు గ్రామాలను ఖాళీ చేసి పునరావాస ప్రాంతాలకు తరలివెళ్లాలని కోరారు. మరోవైపు చెప్పినట్లుగానే మార్కాపురం జిల్లాను ఏర్పాటు చేశామని ఆయన గుర్తు చేశారు.

వెలిగొండ నిర్వాసితులకు పూర్తి పరిహారం చెల్లించిన తర్వాతే నీటిని విడుదల చేస్తామని మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి తెలిపారు. గత ఐదేళ్లలో రైతులకు జరిగిన అన్యాయాన్ని ప్రజలు గుర్తించారని చెప్పారు. ఈ ప్రాజెక్టును క్రమపద్ధతిలో పూర్తి చేయడంతోపాటు నిర్వాసితుల సమస్యల పరిష్కారానికీ సమాన ప్రాధాన్యం ఇచ్చామని వెల్లడించారు. తమకు జిల్లాతో పాటు వెలిగొండ పూర్తి చేసిన సీఎం పేరు మీద చంద్రన్న మార్కాపురం జిల్లాగా పేరు పెట్టాలని 117 మంది శాసనసభ్యులు సంతకాలు చేశారని కందుల నారాయణరెడ్డి పేర్కొన్నారు.

### ప్రభుత్వం చేసిన సాయం మర్చిపోలేం

ముఖ్యమంత్రి చంద్రబాబు తమకు అన్ని సౌకర్యాలు కల్పించారని నిర్వాసితులు తెలిపారు. కూటమి ప్రభుత్వం చేసిన సాయం మర్చిపోలేమన్నారు. తాము చూడలేం అనుకున్న ప్రాజెక్టు పూర్తయినందుకు ఆనందంగా ఉందని భావోద్వేగానికి గురయ్యారు. మొత్తంగా వెలిగొండ నిర్వాసితుల త్యాగాలకు పరిహారంతో ప్రభుత్వం భరోసా కల్పించింది. మూడు దశాబ్దాల నిరీక్షణకు తెరదించుతూ ఈ ప్రాజెక్టు పూర్తికి అడుగులు వేగవంతమయ్యాయి. ఇక నల్లమలసాగర్ జలాలతో ప్రకాశం ప్రాంత రైతుల కలలు సాకారం కావడమే లక్ష్యంగా సర్కార్? ముందుకు సాగుతోంది.

## క్షేత్రస్థాయి కేడర్ పై జగన్ గురి

**విజయవాడ :** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి రాజకీయంగా మరోసారి ప్రజల్లోకి వెళ్లే ప్రయత్నాన్ని వేగవంతం చేస్తున్నారు. 2024 ఎన్నికల్లో ఎదురైన ఘోర పరాజయం తర్వాత కొంతకాలం పార్టీ కార్యాలయానికే పరిమితమైన ఆయన ఇటీవల వరుస పర్యటనలు చేపడుతున్నారు. ఈ పర్యటనలు కేవలం పార్టీ నేతలను పరామర్శించేందుకే కాకుండా క్షేత్రస్థాయిలో ప్రజల పరిస్థితిని అర్థం చేసుకునేందుకు కూడా ఉపయోగపడుతున్నాయనే చర్చ రాజకీయ వర్గాల్లో సాగుతోంది.జగన్‌కు దాదాపు రెండు దశాబ్దాల రాజకీయ అనుభవం ఉంది. ఈ కాలంలో ఎదురైన విజయాలు, పరాజయాల నుంచి ఆయన ఎన్నో విషయాలు నేర్చుకున్నారని పార్టీ వర్గాలు భావిస్తున్నాయి. ముఖ్యంగా ప్రజల స్పందనను అంచనా వేయడంలో జగన్‌కు మంచి అవగాహన ఉందనే అభిప్రాయం ఆయన అనుచరుల్లో ఉంది. గత ఎన్నికల్లో పార్టీకి ఎదురైన ఫలితాలకు కేవలం ప్రభుత్వ వ్యతిరేకత మాత్రమే కారణం కాదని, సంస్థాగతంగా జరిగిన లోపాలు కూడా కీలక పాత్ర పోషించాయని వైసీపీ నాయకత్వం గుర్తించినట్లు తెలుస్తోంది.ఎన్నికల అనంతరం పార్టీ శ్రేణుల్లో కొంత నిరుత్సాహం కనిపించింది. పలువురు నాయకులు, కార్యకర్తలు రాజకీయంగా క్రియాశీలత తగ్గించుకోవడంతో క్షేత్రస్థాయిలో వైసీపీ బలహీనపడిందనే భావన ఏర్పడింది. ఈ నేపథ్యంలో జగన్ స్వయంగా ప్రజల్లోకి రావడం పార్టీ క్యాడర్‌కు కొత్త ధైర్యాన్ని ఇచ్చిందని వైసీపీ వర్గాలు చెబుతున్నాయి.ఇటీవల గోదావరి జిల్లాలు, ఉత్తరాంధ్ర, కర్నూలు ప్రాంతాల్లో జగన్ పర్యటించారు. ఆయా ప్రాంతాల్లో ఆయనను చూసేందుకు పెద్ద సంఖ్యలో ప్రజలు తరలిరావడం పార్టీ నాయకుల్లో ఆసక్తిని పెంచింది. ఈ స్పందనను వైసీపీ నాయకత్వం రాజకీయంగా అనుకూల సంకేతంగా భావిస్తున్నట్లు తెలుస్తోంది. ప్రజల్లో పార్టీకి పూర్తిగా ఆదరణ తగ్గిపోలేదని, సరైన కార్యక్రమాలతో తిరిగి బలపడే అవకాశం ఉందనే నమ్మకం కార్యకర్తల్లో ఏర్పడుతోందని సమాచారంఅయితే కేవలం జనసమీకరణతోనే రాజకీయ విజయాన్ని సాధించడం సాధ్యం కాదనే విషయం కూడా వైసీపీకి తెలుసని పరిశీలకులు అంటున్నారు. గతంలో జరిగిన సంస్థాగత లోపాలను సరిదిద్దడం, నియోజకవర్గ స్థాయిలో నాయకుల మధ్య సమన్వయం పెంచడం, కార్యకర్తలను మళ్లీ చురుగ్గా పనిచేసేలా చేయడం కీలకంగా మారనుంది. ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేయడంతో పాటు పార్టీకి స్పష్టమైన కార్యాచరణ అవసరం.ఇదే సమయంలో జగన్ పర్యటనలు కూటమి పార్టీల్లో కూడా రాజకీయ చర్చకు కారణమవుతున్నాయని వైసీపీ వర్గాలు భావిస్తున్నాయి. ప్రస్తుతం ప్రభుత్వం రెండేళ్ల పాలన పూర్తి చేసుకున్న దశలో ప్రతిపక్ష నేతగా జగన్ ప్రజల్లో చురుగ్గా తిరగడం రాబోయే రాజకీయ సమీకరణాలపై ప్రభావం చూపవచ్చనే అంచనాలు ఉన్నాయి.మొత్తంగా చూస్తే జగన్ పర్యటనలు వైసీపీకి రాజకీయంగా మళ్లీ చైతన్యం తీసుకొచ్చే ప్రయత్నంగా కనిపిస్తున్నాయి. ఇకపై కూడా ఇదే దూకుడును కొనసాగిస్తూ జిల్లాల వారీగా పర్యటనలు నిర్వహించాలని పార్టీ యోచిస్తున్నట్లు తెలుస్తోంది. ప్రజల మధ్య నిరంతరం ఉంటూ పార్టీని పునర్నిర్మించడమే లక్ష్యంగా జగన్ ముందుకు సాగితే, రాబోయే రోజుల్లో ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో మరిన్ని ఆసక్తికర పరిణామాలు చోటుచేసుకునే అవకాశం ఉంది

### మండలిలో..

ఆంధ్రప్రదేశ్ శాసనసభ బడ్జెట్ సమావేశాల తొలి రోజే ప్రధాన ప్రతిపక్షమైన వైఎస్సార్‌సీపీ అనుసరించిన వ్యూహాత్మక వైఖరి రాజకీయంగా తీవ్ర విమర్శలకు దారితీసింది. ప్రజా సమస్యలపై పోరాడేందుకు దక్కిన అత్యున్నత రాజ్యాంగ వేదికైన శాసనసభను బహిష్కరించి, కేవలం శాసనమండలిలో డీఎస్సీపై వాయిదా తీర్మానం ఇవ్వడం ద్వారా ఆ పార్టీ తన బలహీనతను తానే బయటపెట్టుకుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. అసెంబ్లీలో ప్రజాప్రతినిధులుగా గొంతు విప్పాల్సిన 11 మంది ఎమ్మెల్యేలు సభకు రాకుండా ముఖం చాటేయడం పార్టీ ప్రజాస్వామిక విశ్వసనీయతను ప్రజల్లో తీవ్రంగా దెబ్బతీస్తోంది.విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ పూర్తి గణాంకాలతో ప్రతిపక్ష వైఖరిని ఎండగడుతూ.. అసెంబ్లీకి వచ్చి డీఎస్సీ సహా ఏ అంశంపైనైనా చర్చించాలని పదేపదే విసిరిన సవాల్‌కు వైఎస్సార్‌సీపీ నుంచి అత్యంత పేలవమైన స్పందన వచ్చింది. సభలో ఉన్న ప్రజాప్రతినిధులెవరూ ఆ సవాల్‌ను స్వీకరించే సాహసం చేయకపోగా, సభకు వచ్చే అర్హతే లేని మాజీ మంత్రి పేర్ని నాని బయట మీడియా ముందుకొచ్చి తాను చర్చకు వస్తానని ప్రకటించడం రాజకీయ విశ్లేషకులను విస్మయానికి గురిచేసింది. ఎన్నికైన 11 మంది ఎమ్మెల్యేలలో ఏ ఒక్కరూ లోకేష్ సవాల్‌ను ఎదుర్కొనేందుకు ముందుకు రాకపోవడం పార్టీలోని నాయకత్వ లోపాన్ని స్పష్టం చేస్తోంది.ప్రజా సమస్యలపై సభలో నిలదీయకుండా గురువారం నాటి ప్రెస్ మీట్‌కు వాయిదా వేసుకోవడం ద్వారా ప్రతిపక్షం తనకు తానే రాజకీయంగా మరింత ఆత్మరక్షణలో పడింది.

# బీసీల విషయంలో టీడీపీది 'సెల్ఫ్ డబ్బా'!

## -చిత్తశుద్ధి ఉంటే బీసీ అభ్యర్థిని ముఖ్యమంత్రిని చేయాలి

## -బీసీల నిజమైన నేస్తం కాంగ్రెస్ ఒక్కటే: డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి



వేంపల్లి, ఆగస్టు 19 (కదిలించే వార్త): బీసీల సంక్షేమం, సాధికారత విషయంలో టీడీపీ చేస్తున్న ప్రచారం 'సెల్ఫ్ డబ్బా' మాత్రమేనని, బీసీలకు నిజమైన నేస్తం కాంగ్రెస్ పార్టీ ఒక్కటేనని కాంగ్రెస్ రాష్ట్ర మీడియా చైర్మన్, రాజ్యసభ మాజీ సభ్యులు డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి అన్నారు.బుధవారం వేంపల్లిలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. టీడీపీ ఆవిర్భవించక ముందే కాంగ్రెస్ ప్రభుత్వం బీసీల అభ్యున్నతికి అనేక చర్యలు చేపట్టిందన్నారు. 1970లో అప్పటి ముఖ్యమంత్రి కాసు బ్రహ్మానందరెడ్డి హయాంలో విద్య, ఉద్యోగాల్లో బీసీలకు 25 శాతం రిజర్వేషన్లు కల్పించామని, దీనివల్ల లక్షలాది మంది బీసీలకు ఉన్నత విద్య, ఉద్యోగాల్లో అవకాశాలు లభించాయని తెలిపారు.1994లో స్థానిక సంస్థల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం చట్టం తీసుకొచ్చిందని గుర్తుచేశారు. ఈ నిర్ణయాన్ని కూడా టీడీపీ తన ఖాతాలో వేసుకోవడం సరికాదన్నారు.వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో 2008లో బీసీ విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లు అమలు చేశామని తెలిపారు. బీసీ కమిషన్, బీసీ కార్పొరేషన్, బీసీ డైరెక్టరేట్‌తో పాటు పలు కులాల కార్పొరేషన్లు, బీసీ హాస్టళ్లు, గురుకులాలు, స్టడీ సర్కిళ్లు వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలు కాంగ్రెస్ హయాంలోనే ప్రారంభమయ్యాయని పేర్కొన్నారు.వీహెచ్ హనుమంతరావు, డి. శ్రీనివాస్, కేశవరావు, బొత్స సత్యనారాయణ, రఘువీరారెడ్డి వంటి బీసీ నాయకులకు కాంగ్రెస్‌లో పీసీసీ అధ్యక్షులుగా అవకాశం కల్పించినట్లు తెలిపారు.బీసీలకు న్యాయం చేసింది కాంగ్రెస్ పార్టీ కాగా, తామే చేశామని టీడీపీ చెప్పుకోవడం "సొమ్మొకడిది.. సోకొకడిది" అన్న చందంగా ఉందని తులసిరెడ్డి విమర్శించారు.టీడీపీకి నిజంగా బీసీలపై ప్రేమ, చిత్తశుద్ధి ఉంటే చంద్రబాబు స్థానంలో బీసీ అభ్యర్థిని ముఖ్యమంత్రిగా చేసి చూపించాలని తులసిరెడ్డి సవాల్ విసిరారు.

# విద్యుత్ సరఫరాకు అంతరాయం

## -11 కేవీ ఆర్టీసీ ఫీడర్‌లో ట్రీ కటింగ్ పనులు

## -ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు సరఫరా నిలిపివేత



వేంపల్లె, ఆగస్టు 19 (కదిలించే వార్త):

వేంపల్లె పట్టణంలో 11 కేవీ ఆర్టీసీ ఫీడర్‌కు సంబంధించిన విద్యుత్ లైన్ల సమీపంలో ట్రీ కటింగ్ పనులు చేపట్టనున్నందున గురువారం (ఆగస్టు 20) ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని ఏపీఎస్పీడీసీఎల్ వేంపల్లె ఇన్‌చార్జి ఏఈ మైకేల్ జాక్సన్ తెలిపారు.ట్రీ కటింగ్ పనుల నేపథ్యంలో కడప రోడ్డు, ఎస్సీ కాలనీ, ఆర్టీసీ బస్టాండ్, పోలీస్ స్టేషన్, ప్రభుత్వ ఆసుపత్రి, ఆర్అండ్‌బీ బంగ్లా, టీటీడీ కల్యాణ మండపం, పుల్లయ్యతోట, బూడిదిగుంట, గౌరీ టెంపుల్ ప్రాంతం, చైతన్య స్కూల్ ప్రాంతం, హైస్కూల్ ప్రాంతం, స్టేట్ బ్యాంక్, యూనియన్ బ్యాంక్, ఆంధ్ర బ్యాంక్, ఓల్డ్ మార్కెట్, కాపు వీధి, పాతపేట, అమ్మవారిశాల వీధి, బొడ్డు జావిడి, విడాలమిట్ట తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిచిపోనుందని ఆయన తెలిపారు.విద్యుత్ లైన్లకు సమీపంలో ఉన్న చెట్ల కొమ్మలను తొలగించడం ద్వారా విద్యుత్ ప్రమాదాలను నివారించడంతో పాటు సరఫరా వ్యవస్థను మరింత సురక్షితంగా నిర్వహించేందుకు ఈ పనులు చేపడుతున్నట్లు ఇన్‌చార్జి ఏఈ మైకేల్ జాక్సన్ పేర్కొన్నారు.విద్యుత్ సరఫరా నిలిచే విషయాన్ని వినియోగదారులు ముందుగానే గమనించి అవసరమైన ఏర్పాట్లు చేసుకోవాలని, నిర్ణీత సమయం కంటే ముందుగానే పనులు పూర్తయితే విద్యుత్ సరఫరాను పునరుద్ధరించే అవకాశం ఉంటుందని తెలిపారు.విద్యుత్ వినియోగదారులు, ప్రజలు ఏపీఎస్పీడీసీఎల్ సిబ్బందికి సహకరించాలని ఇన్‌చార్జి ఏఈ మైకేల్ జాక్సన్ కోరారు.

# బాలికల భద్రతపై అవగాహన కార్యక్రమం

## - ట్రిబుల్ ఐటీ క్యాంపస్‌లో మహిళా సెల్, ఐసీసీ, ఎన్ఎస్ఎస్ సంయుక్త ఆధ్వర్యంలో కార్యక్రమం



వేంపల్లె ఆగస్టు 19 (కదిలించే వార్త):

బాలికల భద్రత, ఆత్మవిశ్వాసం, స్వీయరక్షణ, సామాజిక బాధ్యతపై అవగాహన కల్పించేందుకు ఆర్‌కే వ్యాలీ క్యాంపస్‌లో మహిళా సెల్, ఐసీసీ, ఎన్ఎస్ఎస్ సంయుక్త ఆధ్వర్యంలో పీయూసీ విద్యార్థినులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆర్‌కే వ్యాలీ ఎస్ఐ శ్రీప్రియ విద్యార్థినులకు బాలికల భద్రత, చట్టపరమైన హక్కులు, అప్రమత్తత, ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాల్సిన అవసరంపై విలువైన సూచనలు చేశారు. ఎలాంటి పరిస్థితులు ఎదురైనా ధైర్యంగా ఉండాలని, సమస్యలను నిర్భయంగా సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు.విద్యార్థినుల్లో భద్రతపై అవగాహన పెంపొందించడంతో పాటు స్వీయరక్షణ నైపుణ్యాలు, ఆత్మవిశ్వాసం, సామాజిక బాధ్యతను పెంపొందించడంలో ఇటువంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డా. జే. దీప్తి, ఐసీసీ కోఆర్డినేటర్ చల్లా రత్నకుమారి, వార్డెన్లు డా. ప్రభావతి,షమ్షాద్ బేగం, సెక్యూరిటీ ఆఫీసర్ డా. రుద్ర రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

### సీతారాముల కళ్యాణం-కళ్యాణ మండపం ప్రారంభోత్సవానికి తరలిరండి

సింహాద్రిపురం కదిలించే వార్త ఆగస్టు 19 వైఎస్సార్ కడప జిల్లా సింహాద్రిపురం మండలం అంకాలమ్మగూడూరు గ్రామంలో ఈనెల 23వ తేదీ (ఆదివారం) నూతనంగా నిర్మించిన 'దేవిరెడ్డి కొండారెడ్డి కళ్యాణ మండపం' ప్రారంభోత్సవం మరియు శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించనున్నట్లు దేవిరెడ్డి కిషోర్ కుమార్ రెడ్డి,చప్పిడి రాజశేఖర్ రెడ్డి లు తెలిపారు.?దివంగత దేవిరెడ్డి కొండారెడ్డి,దేవిరెడ్డి అశోక్ కుమార్ రెడ్డిల జ్ఞాపకార్థం దేవిరెడ్డి కిషోర్ కుమార్ రెడ్డి,కవిత దంపతులు సుమారు రూ.35 లక్షల వ్యయంతో ఈ కళ్యాణ మండపాన్ని నిర్మించారు.అలాగే దివంగత చప్పిడి వెంకటరామిరెడ్డి,రమణమ్మల జ్ఞాపకార్థం చప్పిడి రాజశేఖర్ రెడ్డి, స్వర్ణలత దంపతులు రూ.10 లక్షల వ్యయంతో ప్రహరీ గోడ,వంటశాల నిర్మాణాన్ని చేపట్టారు.ఈ ప్రాంగణానికి వెలుగుగోటి మధుసూదన రెడ్డి స్థలాన్ని దానం చేయగా అంకాలమ్మ తల్లి దేవస్థాన నిధులతో భోజనశాలను నిర్మించారు.?ఈ ప్రారంభోత్సవ వేడుకల సందర్భంగా శ్రీ సీతారాముల కళ్యాణం,అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు,అన్నదాన కార్యక్రమాలు నిర్వహించనున్నారు. కావున గ్రామస్తులు,పరిసర ప్రాంతాల భక్తులు,ప్రజాప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని దాతలు దేవిరెడ్డి కిషోర్ కుమార్ రెడ్డి,చప్పిడి రాజశేఖర్ రెడ్డిలతో పాటు దేవస్థాన చైర్మన్ కోనా సోమకొండారెడ్డి,గ్రామ పెద్దలు యమ్మనూరు రమణారెడ్డి, యమ్మనూరు పద్మనాభ రెడ్డి, యంగమ్మగారి రఘునాథ రెడ్డి తదితరులు కోరారు.



# రైతులు విశిష్ట సంఖ్య తప్పనిసరిగా నమోదు చేసుకోవాలి

## -'పొలం బడి' కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకులు ప్రభాకర్‌రెడ్డి

## -వరి నాట్లలో శాస్త్రీయ పద్ధతులు పాటించాలి.. ఎల్‌నినో పరిస్థితుల్లో స్వల్పకాలిక పంటలకు ప్రాధాన్యం





వేంపల్లె ఆగస్టు 19 (కదిలించే వార్త):

భవిష్యత్తులో ప్రభుత్వం అమలు చేసే వివిధ వ్యవసాయ పథకాల ప్రయోజనాలు పొందాలంటే ప్రతి రైతు 11 అంకెలతో కూడిన విశిష్ట గుర్తింపు సంఖ్య (ఐడీ)ను తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని పులివెందుల డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు ప్రభాకర్‌రెడ్డి సూచించారు.బుధవారం వేంపల్లి మండలం ఇడుపులపాయ గ్రామంలో మండల వ్యవసాయ అధికారి బాలగంగాధర్‌రెడ్డి ఆధ్వర్యంలో 'పొలం బడి' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడిన ప్రభాకర్‌రెడ్డి రైతులందరూ తమ విశిష్ట సంఖ్యను నమోదు చేయించుకోవాలని, భవిష్యత్తులో వివిధ ప్రభుత్వ పథకాల ద్వారా ప్రయోజనాలు పొందేందుకు ఈ ఐడీ నంబర్ ఎంతో కీలకమని తెలిపారు.మండల వ్యవసాయ అధికారి బాలగంగాధర్‌రెడ్డి మాట్లాడుతూ వరి నాట్లు వేసే సమయంలో రైతులు నారు కొనలను తుంచి నాటుకోవాలని సూచించారు. పొలాల్లో కాలిబాటలు తప్పనిసరిగా ఏర్పాటు చేసుకోవాలని, ప్రకృతి వ్యవసాయ పద్ధతులను పాటించాలని తెలిపారు.రైతులందరూ తమ పంట వివరాలను ఈ-పంటలో తప్పనిసరిగా నమోదు చేయించుకోవాలని సూచించారు. ప్రస్తుత ఎల్‌నినో వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రైతులు తక్కువ కాల వ్యవధిలో చేతికి వచ్చే స్వల్పకాలిక పంటలను సాగు చేయడం ద్వారా వాతావరణ ప్రతికూలతల ప్రభావాన్ని తగ్గించుకోవాలని సూచించారు.అనంతరం వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో వరి పంట పొలాలను సందర్శించి, పంటలో చీడపీడలను గుర్తించే విధానం, వాటి నివారణకు తీసుకోవాల్సిన చర్యలను రైతులకు వివరించారు.ఈ కార్యక్రమంలో రైతు సేవా కేంద్రాల సిబ్బంది, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా అందుల ఆశ్రమం 11వ వార్షికోత్సవం



పులివెందుల కదిలించే వార్త ఆగస్టు 19

పులివెందుల పట్టణ పరిధిలోని శ్రీనివాస థియేటర్ దగ్గర కచేరీ రోడ్డు గీత మందిరం పక్కన శ్రీ వీరనారాయణ స్వామి అందులో ఆశ్రమం లో బుధవారం 11వ వార్షికోత్సవ ఘనంగా నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిథులుగా పులివెందుల తహసిల్దార్ నజీర్ అహ్మద్ ఆర్ డి ఓ ఆఫీస్ ఏ ఓ వెంకటసుబ్బయ్య మరియు ట్రాఫిక్ సిఐ ప్రసాద్ రావు మరియు ముఖ్యఅతిథిగా లక్ష్మీనారాయణ రిటైర్డ్ టీచర్ లు హాజరయ్యారు. వాటిలో భాగంగా ఎమ్మార్వో ఏవో సిఐ లచేతుల మీదుగా లక్ష్మీనారాయణకు పూలమాలతో శాలువాతో సత్కరించి సన్మానం చేయడం జరిగింది. లక్ష్మీనారాయణ రిటైర్డ్ టీచర్ లక్ష్మీనారాయణ ఒక ఆంధ్రుడు సర్వేంద్రియానం నయనం ప్రధానమన్నారు బ్రెయిలీ లిపి ద్వారా చదువుకొని ప్రభుత్వ టీచర్గా ఉద్యోగం సాధించి కళ్ళు ఉన్న పిల్లలకు పాఠాలు చెప్పి ఎంతోమందిని ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దారు వీరు శిష్యుల్లో అధులు 12 మంది ప్రభుత్వ ఉద్యోగాలు సాధించారు 16 మందికి అందులకు తానే పెళ్లిళ్లు కూడా చేశాడు . ఈ సందర్భంగా తహసిల్దార్ నజీర్ అహ్మద్ మాట్లాడుతూ శ్రీ వీరనారాయణ స్వామి అందులో ఆశ్రమానికి స్థలం కోసం అర్జీ పెట్టుకోవడం జరిగింది ఈ స్థలం అర్జీ నిమిత్తమై కలెక్టరేట్ పంపడం జరిగింది. త్వరలోనే వీరనారాయణ స్వామి అంధుల ఆశ్రమానికి స్థలం ఏర్పాటు కోసమే నా వంతు కృషి చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. అనంతరం అంధులకు వస్త్ర దుకాణము అధ్యక్షుడు చాగలేటి సుబ్బా రాయుడు అందులకు చీరలు పంపిణీ చేశారు .

**బ్రాహ్మణ పల్లె సాయిబాబా ట్రస్ట్ వారు భోజనాలు ఏర్పాటు చేశారు.**

అనిమెల రామ మోహన్ మాట్లాడుతూ ఆశ్రమం అభివృద్ధి సహకారం అందించిన అధికారులు, దాతలు, మీడియా మిత్రులు , రాజకీయ నాయకులు, స్వచ్ఛంద సేవ సంస్థలు శ్రియోభిలాసులు జేఎన్టీయూ మరియులయోల అధ్యాపకులు హృదయ పూర్వక దన్యవాదములు తెలియజేశాడు ప్రతి వార్షికోత్సవం విద్యార్థిని విద్యార్థులు తమ వంతు సేవ చేసేవారు.ఈ కార్యక్రమం లో బీటెక్ జెఎన్టియు విద్యార్థిని విద్యార్థులు నరసింహ హర్షవర్ధన్ రఘు, హిమబిందు హేమ శ్రీ చందన తదితరులు పాల్గొన్నారు..



# ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం

పులివెందుల రూరల్ కదిలించే వార్త ఆగస్టు 19 పులివెందుల పట్టణంలోని పాత బస్టాండ్ లో ఉన్న అమ్మ స్టూడియో నందు బుధవారం ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. వైయస్సార్ అసోసియేషన్ యూనియన్ అధ్యక్షుడు అల్లా బాకాష్,గౌరవ అధ్యక్షులు శివారెడ్డి ప్రసాద్ ఆధ్వర్యంలో ఫోటోగ్రఫీ వ్యవస్థాపకుడు లూయిస్ జాకస్ మండే డాగు రే చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా అన్నయ వాళ్ళ అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని వైయస్సార్ ఫోటో అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించి స్వీట్లు పంపిణీ చేస్తున్నామన్నారు. ప్రతి ఫోటోగ్రాఫర్ ఆయనను ఆదర్శంగా తీసుకోవాలని,సమాజంలో మధుర జ్ఞాపకాలను, ముఖ్యమైన ఘట్టాలను శాశ్వతంగా భద్రపరిచే గొప్ప వృత్తి ఫోటోగ్రఫీ అని కొనియాడారు. సాంకేతికత ఎంత మారినా, ఫోటోగ్రాఫర్ల శ్రమ మరియు కళాత్మక దృష్టి సమాజానికి ఎల్లప్పుడూ ప్రత్యేకమైనవేనని పేర్కొన్నారు. నియోజకవర్గంలోని ఫోటోగ్రాఫర్లందరూ ఐక్యతతో మెలుగుతూ, వృత్తిపరమైన సవాళ్లను ఎదుర్కొంటూ ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఫోటోగ్రాఫర్లు మస్తాన్ సురేంద్ర నారాయణ సుధాకర్ ప్రసాద్ రాజా తదితరులు పాల్గొన్నారు



# భక్తిశ్రద్ధలతో రామేశ్వర శివాలయంలో విశేష పూజలు

## -భక్తులకు అన్నదానం



పులివెందుల కదిలించే వార్త ఆగస్టు 19

పులివెందుల పట్టణంలోని బ్రాహ్మణపల్లి రోడ్డు శ్రీ రామ హాల్ నాగలకట్ట వద్ద శివాలయంలో నూతనంగా శివలింగ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో మూడు రోజుల నుంచి ఆలయ నిర్వాహకులు పురోహితులు కన్నుల పండుగ నిర్వహించారు. బుధవారం ఆలయంలో శివలింగతోపాటు సాయిబాబా విగ్రహం నవగ్రహాలు కనకదుర్గమ్మ తల్లి విగ్రహం వినాయకమయ్య విగ్రహాలను ప్రతిష్టించారు. కీర్తిశేషులు అల్లూరు కోటయ్య గారి జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు ఆలయ నిర్వాహకులు కేశవ కుటుంబ సభ్యులు మహేష్ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి హోమాలు అభిషేకాలు చేశారు విషం సందర్భంగా భక్తులకు దాతల సహాయంతో అన్న ప్రసాదాలను పంపిణీ చేశారు కార్యక్రమంలో శ్రీనివాసులు రేఖ నాగేంద్ర రెడ్డి తదితరులు పాల్గొన్నారు



# వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ (ఆత్మ) ఆధ్వర్యంలో రైతు విజ్ఞాన యాత్ర.

**-రైతులు వ్యవసాయ సాగులో సాంకేతికతను అందిపుచ్చుకోవాలి.**

**-పులివెందుల వ్యవసాయ సహాయ సంచాలకులు ప్రభాకర్ రెడ్డి.**

పులివెందుల కదిలించే వార్త ఆగస్టు 19 వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ(ఆత్మ) ఆధ్వర్యంలో బుధవారం సుమారు 60 మంది రైతులను క్షేత్రస్థాయిలో వ్యవసాయ సాగు పద్ధతులను మరియు వివిధ రకాల పంటలను పరిశీలించడానికి పులివెందుల నుండి సత్యసాయి జిల్లా కదిరి వ్యవసాయ పరిశోధన స్థానం లో పండించే వివిధ రకాల పంటలను పరిశీలించుట కొరకై రైతు విజ్ఞాన యాత్రను స్థానిక పులివెందుల వ్యవసాయ డివిజన్ సహాయ సంచాలకులు లాంఛనంగా ప్రారంభించారు ఈ కార్యక్రమంలో ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ రైతులు వ్యవసాయ సాగులో సాంకేతికతను అందిపుచ్చుకొని అధిక దిగుబడులు సాధించాలన్నారు . కదిరి వ్యవసాయ పరిశోధన స్థానంలో అధిక దిగుబడినిచ్చే వివిధ రకాల వేరుశనగ వంగడాలను రైతులకు పరిచయం చేయడానికి మరియు అక్కడ పండించే వివిధ రకాల వ్యవసాయ సాగు పద్ధతులను శాస్త్రవేత్తల ద్వారా తెలుసుకొని మన ప్రాంతానికి అధిక దిగుబడినిచ్చే వంగడాలను పరిచయం చేయడానికి ఈ విజ్ఞాన యాత్ర ఎంతగానో ఉపయోగంగా ఉంటుందని రానున్న కాలంలో వేరుశనగ పంట విస్తీర్ణం పెంచే దిశగా చర్యలు తీసుకుంటున్నామని ఆయన రైతులను ఉద్దేశించి తెలిపారు. అదే విధంగా ఈ రైతు విజ్ఞాన యాత్ర ద్వారా సత్యసాయి జిల్లాలో ప్రకృతి వ్యవసాయం



ద్వారా పండించే ఫ్రీ మాన్సూన్ డ్రై సోయింగ్ విధానాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలనకు ఎంతగానో ఉపయోగకరంగా ఉంటుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ వ్యవసాయ అధికారి సునీల్ కుమార్ రెడ్డి, వేంపల్లి మండల వ్యవసాయ అధికారి బాలగంగాధర్ రెడ్డి, ఆత్మ బ్లాక్ టెక్నాలజీ మేనేజర్లు రాజారెడ్డి, రమాదేవి ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, రైతులు ,ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# డిజిటల్ యుగంలో స్టార్టప్ల పాత్ర పై అవగాహన సదస్సు

పులివెందుల కదిలించే వార్త ఆగస్టు 19పులివెందుల ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో బుధవారం ప్రిన్సిపల్ డాక్టర్ బి.శ్రీనివాసులు అధ్యక్షతన స్టార్ట్ అప్ లపై అవగాహన సదస్సు నిర్వహించటం జరిగినది.కలెక్టర్ చెరకూరి శ్రీధర్ ప్రోత్సాహంతో కడప స్టార్ టాప్ హబ్ నుంచి సురేష్ లోక్ నాథ్ ఉదయ్ పాల్గొని కలలు కనడమే కాదు వాటికి తొలి అడుగు వేయడమే స్టార్ట్ అప్ అని విజయం ఒక్కరోజులో రాదు ఎన్నో వైఫల్యాలు సవాళ్లు కష్టాల తర్వాత వస్తుంది. సమస్యలను అవకాశాలుగా మార్చి కొత్త ఆలోచనలతో ముందుకు సాగే వారే నిజమైన ఎంటర్ పెనూర్,నేను సాధించగలను అనే నమ్మకంతో ప్రతిరోజు ఒక అడుగు ముందుకు వేయడమే కాక ఆలోచన చిన్నదైనా సంకల్పం పెద్దదిగా ఉంటే ఒకరోజు అదే ఆలోచన గొప్ప విజయం గా మారుతుంది.ప్రతి సమస్య ఒక కొత్త అవకాశం ప్రతివైఫల్యం ఒక పాఠం ప్రతి చిన్న విషయం మీ లక్ష్యానికి మరో అడుగు . కాబట్టి భయపడకుండా ప్రయత్నించండి అని ఎన్నో ఉదాహరణలతో వివరించారు.వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ యు శ్రీనిత మాట్లాడుతూ ఈరోజు మీరు వేసే చిన్న అడిగే రేపటి పెద్ద విషయానికి పునాది కావచ్చు ఆలోచించండి ప్రారంభించండి నేర్చుకోండి పోరాడండి గెలవండి మీ కలను సాకారం చేసుకోండి అని వివరించారు.ఈ కార్యక్రమంలో శివరామిరెడ్డి, సుగుణ, ఓబుల్ రెడ్డి, విజయలక్ష్మి ,వినోద, నారాయణమూర్తి, వాణి, గౌతమి, శ్రీనివాసులు రెడ్డి, మరియు ఇతర అధ్యాపకులు అధ్యాపకేతర బృందం పాల్గొన్నారు.



# ఆగస్టు 20న ప్రపంచ దోమల దినోత్సవం

పులివెందుల కదిలించే వార్త ఆగస్టు 19

ప్రతి సంవత్సరం ఆగస్టు 20న ప్రపంచ దోమల దినోత్సవాన్ని నిర్వహిస్తున్నామని జిల్లా ఉప వైద్య ఆరోగ్య శాఖాదికారి (పులివెందుల) డాక్టర్ ఖాజా మొనద్దీన్ తెలిపారు.లి దోమల ద్వారా వ్యాపించే మలేరియా, డెంగ్యూ తదితర వ్యాధుల నివారణపై ప్రజల్లో అవగాహన కల్పించడమే ఈ దినోత్సవ ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు.రోనాల్డ్ రాస్ పరిశోధనకు గుర్తుగా1897 ఆగస్టు 20న భారతదేశంలో పనిచేస్తున్న బ్రిటిష్ వైద్యుడు సర్ రోనాల్డ్ రాస్ మలేరియా వ్యాధి వ్యాప్తిలో దోమల పాత్రకు సంబంధించిన కీలక ఆధారాలను గుర్తించారు. ఆడ అనాఫిలిస్ దోమలో మలేరియా పరాన్నజీవి అభివృద్ధి చెందుతున్నట్లు ఆయన పరిశోధన ద్వారా వెల్లడైంది. మలేరియా వ్యాప్తిపై ఆయన చేసిన విశిష్ట పరిశోధనలకు గుర్తింపుగా 1902లో వైద్యశాస్త్రంలో నోబెల్ బహుమతి లభించింది అని డాక్టర్ ఖాజా మొనద్దీన్ తెలిపారు. సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరు దోమకాటుకు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి అని దోమలు వృద్ధి చెందకుండా ఉండాలి అంటే,ఇళ్ల పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూడాలని సిద్దయ్య సూచించారు. పాత టైర్లు, కొబ్బరి చిప్పలు, పూల కుండీలు, కూలర్లు తదితర వాటిలో నీరు నిల్వ కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రతి శుక్రవారం 'డ్రై డే' పాటిస్తూ నీటి పాత్రలను ఖాళీ చేసి శుభ్రం చేసుకోవాలని సూచించారు.దోమ కాటు నుంచి రక్షణ కోసం దోమతెరలు, కిటికీలు, తలుపులకు మెష్లు ఉపయోగించాలని తెలిపారు. జ్వరం, చలి, తలనొప్పి, ఒళ్లు నొప్పులు వంటి లక్షణాలు కనిపిస్తే నిర్లక్ష్యం చేయకుండా సమీపంలోని ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించి వైద్యుల సలహా మేరకు పరీక్షలు చేయించుకోవాలని సూచించారు.దోమల నివారణ ప్రతి ఒక్కరి సామాజిక




బాధ్యత అని, ప్రజలందరూ సమష్టిగా సహకరించి దోమల ద్వారా వ్యాపించే వ్యాధులను అరికట్టాలని సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య పిలుపునిచ్చారు.

# ఓ గర్భిణి ప్రమాదానికి గురై స్వల్ప గాయాలతో తప్పిన ప్రాణాపాయం

**-ఆర్టీసీ డ్రైవర్ నిర్లక్ష్యం..**




పులివెందులకదిలించే వార్త ఆగస్టు 19:

ఆర్టీసీ బస్సు డ్రైవర్, కండక్టర్ నిర్లక్ష్యంతో ఓ గర్భిణి ప్రమాదానికి గురై స్వల్ప గాయాలతో బయటపడిన ఘటన బుధవారం పులివెందులలో చోటుచేసుకుంది. పులివెందుల నియోజకవర్గ పరిధిలోని స్థానిక వేముల మండల కేంద్రానికి చెందిన ఇల్లూరి వరపుత్ర (32) చికిత్స నిమిత్తం వేముల నుంచి పులివెందుల ప్రభుత్వ ఆసుపత్రికి AP 39 UG 1193 నంబర్ గల ఆర్టీసీ బస్సులో ఒంటరిగా ప్రయాణించారు. ఆమె భర్త పీటర్ ముందుగానే పులివెందుల ప్రభుత్వ ఆసుపత్రి వద్ద ఉన్నారు.ఆసుపత్రి వద్ద బస్సు ఆపాలని డ్రైవర్ను కోరినప్పటికీ, బస్సును పూర్తిగా ఆపకుండానే ముందుకు కదిలించినట్లు బాధితురాలు తెలిపారు. దీంతో బస్సు దిగే క్రమంలో ఆమె అదుపుతప్పి కిందపడిపోయారు. ఈ ఘటనలో చేతికి, నడుముకు స్వల్ప గాయాలై తీవ్ర నొప్పికి గురయ్యారు.బస్సు దిగే సమయంలో డ్రైవర్, కండక్టర్ తనను దుర్భాషలాడుతూ మాట్లాడిన తీరు తీవ్రంగా బాధించిందని బాధితురాలు ఆవేదన వ్యక్తం చేశారు. తాను గర్భిణి అని తెలిసినా కనీస మానవత్వం లేకుండా వ్యవహరించడం బాధాకరమని పేర్కొన్నారు.పులివెందుల నియోజకవర్గంలోని ప్రధాన ప్రభుత్వ ఆసుపత్రి వద్ద ప్రయాణికులను సురక్షితంగా దింపేందుకు కూడా సిబ్బంది బాధ్యతగా వ్యవహరించకపోవడంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మహిళలు, చిన్నారులు, వృద్ధుల భద్రతను దృష్టిలో ఉంచుకుని ఆర్టీసీ సిబ్బంది జాగ్రత్తగా వ్యవహరించాలని కోరుతున్నారు.మహిళలకు శ్రీశక్తి పథకం కింద ఉచిత ప్రయాణ సౌకర్యం అందుబాటులో ఉన్నప్పటికీ, టికెట్ల జారీ విషయంలో సిబ్బంది ఇష్టానుసారంగా వ్యవహరిస్తు



న్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. వేములలో బస్సు ఎక్కిన తనకు వేంపల్లి నుంచి టికెట్ ఇచ్చారని బాధితురాలు పేర్కొన్నారు. ఈ అంశంపై కూడా అధికారులు విచారణ చేపట్టాలని ఆమె కోరారు.ఘటనపై పులివెందుల ఆర్టీసీ డిపో మేనేజర్ (డీఎం), ప్రాంతీయ మేనేజర్ (ఆర్ఎం) సమగ్ర విచారణ చేపట్టి బాధ్యులపై తగిన చర్యలు తీసుకోవాలని బాధితురాలి భర్త పీటర్ కోరారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా డ్రైవర్లు, కండక్టర్లకు ప్రయాణికుల భద్రతపై స్పష్టమైన ఆదేశాలు జారీ చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి ఆర్డీవో చిన్నయ్య కృషి

రైతులకు,ప్రజలకు అండగా ఉంటామని ఆర్డీవో భరోసా

పులివెందుల అర్బన్ కదిలించే వార్త ఆగస్టు 19:

పులివెందుల ఆర్డీవో కార్యాలయానికి బుధవారం వచ్చిన పలువురు రైతులు, ప్రజలు తమ భూ సమస్యలు,ఇతర సమస్యలపై ఆర్డీవో చిన్నయ్యకు వినతిపత్రాలు అందజేశారు.అర్జీదారుల సమస్యలను నేరుగా ఆలకించిన ఆర్డీవో,ప్రతి సమస్యను క్షేత్రస్థాయిలో పరిశీలించి చట్టపరిధిలో తగిన న్యాయం చేస్తామని స్పష్టం చేశారు.రెవెన్యూ సమస్యల పరిష్కారంలో జాప్యం లేకుండా వేగంగా చర్యలు తీసుకుంటామని అర్జీదారులకు భరోసా కల్పించారు.





# నూతన వధూవరులకు హృదయపూర్వక ఆశీస్సులు



వేముల కదిలించే వార్త ఆగస్టు 19

వేముల మండలం వి. కొత్తపల్లి గ్రామానికి చెందిన ఎల్లంకూరు సంతోష్ ఒ లక్ష్మీ భారతి నూతన వధూవరులను బుధవారం టీడీపీ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు పేర్ల పార్థసారధి రెడ్డి సోదరుడు పేర్ల శేషారెడ్డి గా ఆత్మీయంగా ఆశీర్వదించరు.ఈ కార్యక్రమంలో కొత్తపల్లికి చెందిన ఎల్లంకూరు రమణ , సిగ మణికంఠ లి పాల్గొని నూతన దంపతులకు శుభాకాంక్షలు తెలుపుతూనూతన దంపతుల జీవితం ప్రేమ, ఆనందం, ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో నిండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని కలకాలం కలిసి సంతోషంగా జీవించలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో వివాహ బంధువులు టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు

# హరహర పుత్రునికి అభిషేకాలు



పులివెందుల కదిలించే వార్త ఆగస్టు 19

పులివెందుల పార్నపల్లి రోడ్డు కోతి సమాధి సమీపంలో కొలువై ఉన్న శ్రీ అయ్యప్ప స్వామి ఆలయంలో హరిహర పుత్రుడు అయ్యప్ప స్వామికి విశేష పూజలు నిర్వహించారు. బుధవారం ఉదయాస్తమ ఆలయ వ్యవస్థాపకులు గురు స్వామి వెంకట రామిరెడ్డి ఆధ్వర్యంలో స్వామివారికి పంచామృత అభిషేకం,సహస్రనామార్చన, బిల్వ అర్చన,అష్టోత్ర శతనామావళి,తదితర పూజ కైకర్యాల అనంతరం అయ్యప్ప స్వామి ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శన మిచ్చారు.ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు గురుస్వామి వెంకట రామిరెడ్డి మాట్లాడుతూ స్వామివారి ఆశీస్సులతో కార్తీక మాసం, 365 రోజులలో ప్రతి నిత్యము బుధవార రోజులలో స్వామివారికి విశేష పూజలు ధూప దీప నైవేద్యాలు భక్తుల సహాయ సహకారాలతో భక్తిశ్రద్ధలతో నిర్వహించడంగ జరుగుతోందన్నారు.ప్రతి మాసంలో అయ్యప్ప స్వామి జన్మ నక్షత్రంలో విశేష పూజలు కూడా నిర్వహించడం జరుగుతుందన్నారు. సాయంకాల సమయాన భజన కార్యక్రమాలు భక్తుల ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం ఆలయ నిర్వాహకులు ఏర్పాటుచేసిన తీర్థ ప్రసాదాలను అయ్యప్ప స్వాములకు భక్తులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వహకులు భక్తులు తదితరులు పాల్గొన్నారు. పివిఎల్ అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న గురుస్వామి

# అన్న హత్య కేసులో తమ్ముడు అరెస్ట్

**- రిమాండ్కు తరలింపు**




బ్రహ్మంగారిమఠం కదిలించే వార్త ఆగస్టు 19

మండల కేంద్రంలో సంచలనం సృష్టించిన అన్న హత్య కేసులోని నిందితుడిని పోలీసులు బుధవారం అరెస్ట్ చేసి రిమాండ్కు తరలించారు. ఈ మేరకు బ్రహ్మంగారిమఠం పోలీసులు అధికారిక ప్రకటన విడుదల చేశారు.

**పోలీసుల కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి**

ఈ నెల 16న బ్రహ్మంగారిమఠంలోని టీజీపీ రోడ్డులో నివాసముంటున్న జేసీబీ ఆపరేటర్ వజ్రాల సురేష్ (39), కుటుంబ కలహాల నేపథ్యంలో తన అన్న వెంకటసుబ్బయ్యను గొడ్డలితో తెగనరికి హతమార్చాడు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు నిందితుడి కోసం గాలింపు చేపట్టారు.

**మైదుకూరు-బద్వేలు రోడ్డులో అరెస్ట్**

బుధవారం ఉదయం 8:30 గంటల సమయంలో మైదుకూరు–బద్వేలు ప్రధాన రహదారిలోని కొత్త బసాపురం గ్రామానికి పడమర దిక్కున ఉన్న శివాలయం సమీపంలో మైదుకూరు రూరల్ ఇన్స్పెక్టర్ జీ. శివశంకర్ తమ సిబ్బందితో కలిసి నిందితుడు వజ్రాల సురేష్ను అదుపులోకి తీసుకున్నారు. అనంతరం నిందితుడిని అరెస్ట్ చేసి, రిమాండ్ నిమిత్తం బద్వేల్ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ (AJCJ) కోర్టులో హాజరుపరిచినట్లు పోలీసులు తెలిపారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటా

**- సమస్యల పరిష్కారమే తొలి ప్రాధాన్యం..**

పులివెందుల టిడిపి ఇంచార్జ్ బీటెక్ రవిలి

పులివెందుల టీడీపీ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన ప్రజాదర్బార్లో మాజీ ఎమ్మెల్సీ పులివెందుల నియోజకవర్గ ఇంచార్జ్ బీటెక్ రవి ప్రజల నుంచి వినతులు స్వీకరిస్తూ ప్రజలను ఆప్యాయంగా పలకరించారు.ఈ సందర్భంగానియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలను ఆయన దృష్టికి తీసుకురాగా, ప్రతి సమస్యను ఓర్పుగా విని, వాటి పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ప్రజా సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటానని బీటెక్ రవి తెలిపారు. ఈ కార్యక్రమంలో పులివెందుల నియోజకవర్గ ప్రజలు పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు



# మార్కెట్ యార్డులో నూతన దుకాణాల సముదాయం ప్రారంభం

**-రైతు సంక్షేమమే కూటమి లక్ష్యం**
**-రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన**
**-బీటెక్ రవి, మార్కెట్ యార్డ్ చైర్మన్ అమర్నాథ్ యాదవ్**





పులివెందుల కదిలించే వార్త ఆగస్టు 19

రైతుల సంక్షేమం,మార్కెట్ కమిటీ అభివృద్ధి ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని పులివెందుల నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ బీటెక్ రవి పేర్కొన్నారు.బుధవారం పులివెందుల వ్యవసాయ మార్కెట్ యార్డు ప్రాంగణంలో నూతనంగా నిర్మించిన 10 దుకాణాల (గదుల) ప్రారంభోత్సవ కార్యక్రమం మార్కెట్ యార్డ్ చైర్మన్ గడ్డం అమర్నాథ్ యాదవ్ అధ్యక్షతన ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీటెక్ రవితో పాటు వేంపల్లె టీడీపీ ఇన్‌ఛార్జ్ అజ్జుగుట్టు రఘునాథరెడ్డి,పోరెడ్డి ప్రభాకర్ రెడ్డి హాజరై నూతన గదులను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో భాగంగా మార్కెట్ యార్డ్ చైర్మన్ గడ్డం అమర్నాథ్ మాట్లాడుతూ వ్యాపారుల విజ్ఞప్తి మేరకు శ్రావణ మాసంలోనే పనులను వేగవంతం చేసి,సుమారు రూ 32.80 లక్షల వ్యయంతో 10 ఆధునిక గదులను అందుబాటులోకి తెచ్చినట్లు మార్కెట్ చైర్మన్ అమర్నాథ్ తెలిపారు.గతంలో ప్రభుత్వం నిర్దేశించిన ?1.08 కోట్ల ఆదాయ లక్ష్యాన్ని అధిగమించి మార్కెట్ యార్డ్ జిల్లాలోనే ప్రథమ స్థానంలో నిలిచిందని వివరించారు.ఈ కార్యక్రమంలో భాగంగా పులివెందుల టిడిపి ఇన్చార్జ్ బిటెక్ రవి మాట్లాడుతూ పాత,కొత్త గదుల ద్వారా మార్కెట్ కమిటీకి నెలకు సుమారు రూ 40 వేల వరకు అద్దె ఆదాయం సమకూరనుందని బీటెక్ రవి పేర్కొన్నారు.అలాగే పులివెందుల మార్కెట్‌ను కేవలం చీనీ పంటకే పరిమితం చేయకుండా అరటి తదితర వాణిజ్య పంటల క్రయవిక్రయాలకు ప్రధాన కేంద్రంగా తీర్చిదిద్దేందుకు జిల్లా కలెక్టర్‌తో చర్చిస్తున్నట్లు నేతలు తెలిపారు.వర్షాభావ పరిస్థితులు ఉన్నప్పటికీ, కాలువల్లోని పూడిక,గుర్రపుడెక్కను తొలగించి పకడ్బందీ వాటర్ మేనేజ్‌మెంట్ ద్వారా శివారు ప్రాంత రైతులకూ సాగునీరు అందిస్తున్నామని స్పష్టం చేశారు.ప్రకృతి వైపరీత్యాలు, ఈదురు గాలులతో అరటి,చీనీ తోటలు దెబ్బతిన్నప్పుడు రైతులకు తగిన న్యాయం జరిగేలా పటిష్ట ప్రణాళిక రూపొందిస్తున్నారని గతంలో మండల కేంద్రాల మీటర్ల వల్ల జరిగిన నష్టాన్ని నివారించేందుకు,ప్రతిపంచాయతీలో గాలి వేగాన్ని కొలిచే సాధనాలు ఏర్పాటు చేసి,ఎకరాకు రూ 3 లక్షల నుంచి రూ 4 లక్షల వరకు బీమా పరిహారం అందేలా చూస్తామని హామీ ఇచ్చారు.మార్కెట్ యార్డులో పనిచేసే హమాలీలు,కార్మికుల దాహార్తిని తీర్చేందుకు రాజ్యసభ ఎంపీ సానా సతీష్ నిధులతో ఆధునిక ఆర్వో వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయనున్నారని అలాగే డిస్ట్రిక్ట్ మినరల్ ఫండ్ నిధులు రూ 22 లక్షలతో మార్కెట్ కాంపౌండ్ వాల్, ముఖద్వారం (ఆర్చ్),గేటు నిర్మాణ పనులు చేపడుతున్నట్లు తెలిపారు.?ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ చంద్ర, సింహాద్రిపురం చైర్మన్,కూటమి నాయకులు, పోరెడ్డి ప్రభాకర్ రెడ్డి, బ్రాహ్మణపల్లి వెంకటరామిరెడ్డి, భరత్ రెడ్డి,వ్యాపారులు,కార్మికులు మరియు నియోజకవర్గ రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# మున్సిపాలిటీ ఎన్నికలు ఎదుర్కొనే ధైర్యం లేక వైకాపా కోర్టుల ఆశ్రయం

**-కోర్టు పిటిషన్ ఉపసంహరించుకోవాలని డిమాండ్**
**-విద్యార్థులను తరలించడంపై తీవ్ర ధ్వజం**




పులివెందుల టీడీపీ ఇంచార్జ్ బీటెక్ రవిమున్సిపాలిటీ ఎన్నికలను ఎదుర్కొనే ధైర్యం లేక వైకాపా నాయకులు కోర్టులను ఆశ్రయిస్తూ తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారని పులివెందుల నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ బీటెక్ రవి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. బుధవారం స్థానిక పులివెందుల టీడీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని వార్డుల విభజన,ఓటర్ల మార్పులను సాకుగా చూపి ఎన్నికలపై స్టే తెచ్చేందుకు వైకాపా మాజీ కౌన్సిలర్ ద్వారా హైకోర్టును ఆశ్రయించడం వారి నైతిక పరాజయానికి నిదర్శనమని అన్నారు.ప్రభుత్వం ప్రత్యక్ష ఎన్నికలకు సిద్ధంగా ఉందని, దమ్ముంటే కోర్టులోని పిటిషన్‌ను వెంటనే ఉపసంహరించుకుని ఎన్నికలను ఎదుర్కోవాలని సవాల్ విసిరారు. కళాశాలలు,పాఠశాలల యాజమాన్యాలు మరియు తల్లిదండ్రుల అనుమతి లేకుండా విద్యార్థులను రాజకీయ ధర్నాలకు తరలించడం ముమ్మాటికీ తప్పిదమని బీటెక్ రవి స్పష్టం చేశారు.భారతీయ న్యాయ సంహిత సెక్షన్ 137 1 బి ప్రకారం ఇది చట్టవిరుద్ధమని,ఇలాంటి చర్యలకు పాల్పడిన వారిపై తల్లిదండ్రుల ఫిర్యాదుల మేరకు విద్యాసంస్థలే కేసులు పెట్టాయని ఇందులో తమ ప్రమేయం ఏమీ లేదని స్పష్టం చేశారు.ఈ విషయమై విద్యార్థుల తల్లిదండ్రులకు బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.మూడుసార్లు ఎంపీగా గెలిచిన నాయకుడు పార్లమెంట్‌లో ప్రజా సమస్యలు,రోడ్ల విస్తరణ వంటి అంశాలపై మాట్లాడకుండా స్థానిక వ్యక్తిగత ప్రయోజనాలపై మాట్లాడటం విడ్డూరంగా ఉందని విమర్శించారు. ముద్దనూరు--తాడిపత్రి లైన్‌కు బలాపనూరు మీదుగా ఫోర్‌లైన్ అనుసంధానం చేయాలని తాము కోరుతుంటే,నియోజకవర్గ అభివృద్ధికి ఏమాత్రం తోడ్పడని వైఖరిని అవలంబిస్తున్నారని మండిపడ్డారు.?ఈ సమావేశంలో పులివెందుల మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ తూగుంట్ల మధుసూదన్ రెడ్డి పలువురు స్థానిక టీడీపీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత అవగాహన- పాఠశాలల వద్ద 'స్కూల్ జోన్' బోర్డులు ఏర్పాటు







పులివెందుల కదిలించే వార్త ఆగస్టు 19

కడప జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఆదేశాల మేరకు పులివెందుల డిఎస్పి మురళి సూచనలు మేరకు పులివెందుల ట్రాఫిక్ సిఐ జి.ప్రసాదరావు రోడ్డు భద్రతపై వాహనదారులు, ప్రజల్లో అవగాహన పెంపొందించడంతో పాటు విద్యార్థుల భద్రతకు అధిక ప్రాధాన్యతనిస్తూ, ప్రధాన రహదారుల వెంబడి ఉన్న అన్ని పాఠశాలల వద్ద స్కూల్ జోన్, బోర్డులను ఏర్పాటు చేశారు.పాఠశాలల సమీపంలో వాహనదారులు వేగాన్ని తగ్గించి అప్రమత్తంగా ప్రయాణించేలా ఈ బోర్డులను ఏర్పాటు చేశారు. విద్యార్థుల రాకపోకల సమయంలో ప్రమాదాలను నివారిస్తూ, పాఠశాలల పరిసరాల్లో సురక్షితమైన వాతావరణాన్ని కల్పించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమని పోలీసులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్ఐ గంగాధర్ రెడ్డి సిబ్బంది శ్రీను, సహదేవరెడ్డి, మహేష్, శివ, కిరణ్ మధుసూదన్ రెడ్డి పాల్గొన్నారు

# శాంతి ర్యాలీకి పోలీసుల సంపూర్ణ సహకారం

**-నేడు వేంపల్లెలో మానవతా సంస్థ ఆధ్వర్యంలో శాంతి ర్యాలీ**



వేంపల్లె ఆగస్టు 19 (కదిలించే వార్త): శాంతి, సోదరభావం, సామాజిక ఐక్యతను పెంపొందించాలనే లక్ష్యంతో మానవతా సంస్థ ఆధ్వర్యంలో గురువారం వేంపల్లెలో నిర్వహించనున్న శాంతి ర్యాలీకి పోలీస్ శాఖ నుంచి సానుకూల స్పందన లభించింది. ర్యాలీని ప్రశాంతంగా, విజయవంతంగా నిర్వహించేందుకు అవసరమైన సహకారం అందిస్తామని పోలీసులు హామీ ఇచ్చారు.శాంతి ర్యాలీ నిర్వహణకు సంబంధించిన వివరాలను తెలియజేసేందుకు మానవతా సంస్థ వేంపల్లె చైర్మన్ చక్రపాణి రెడ్డి, అడ్వైజరీ బోర్డు సభ్యులు రంగారెడ్డి, రాజారాం, జిల్లా సంయుక్త కార్యదర్శి యోగేశ్వర బాబు, కార్యదర్శి శివ మహేశ్వర్ రెడ్డి, ట్రెజరర్ ధనుంజయ, ఈసీ సభ్యుడు యస్థాన్ తదితరులు వేంపల్లె సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌ను కలిసి వివరించారు.ఈ సందర్భంగా శాంతి ర్యాలీ ఉద్దేశాన్ని సీఐ అభినందిస్తూ, కార్యక్రమం విజయవంతంగా నిర్వహించేందుకు పోలీస్ శాఖ తరఫున అవసరమైన సహకారం అందిస్తామని తెలిపారు. శాంతి, సోదరభావం, సామాజిక ఐక్యత కోసం మానవతా సంస్థ సభ్యులతో సమన్వయంతో పనిచేస్తామని హామీ ఇచ్చారు.వేంపల్లెలో శాంతి, మానవతా విలువలు, సోదరభావాన్ని మరింత బలోపేతం చేయడమే శాంతి ర్యాలీ ప్రధాన ఉద్దేశమని మానవతా సంస్థ ప్రతినిధులు తెలిపారు. పోలీస్ శాఖ సానుకూల స్పందనకు కృతజ్ఞతలు తెలిపారు.గురువారం నిర్వహించనున్న శాంతి ర్యాలీలో ప్రజలు, విద్యార్థులు, యువత, మానవతా సంస్థ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు."మానవతే మన మతం.. శాంతియే మన లక్ష్యం" అనే సందేశంతో ర్యాలీ నిర్వహించనున్నట్లు సంస్థ ప్రతినిధులు తెలిపారు.

# క్వాంటమ్ కంప్యూటింగ్‌లో ఆర్‌కే వ్యాలీ విద్యార్థి సత్తా

**-సిల్వర్ మెడల్‌తో జాతీయ స్థాయిలో ప్రతిభ.. సీఎం చేతుల మీదుగా మహేంద్రకు సన్మానం**





వేంపల్లె ఆగస్టు 19 (కదిలించే వార్త):

క్వాంటమ్ కంప్యూటింగ్ వంటి అత్యాధునిక సాంకేతిక రంగంలో ఆర్‌కే వ్యాలీ ట్రిబుల్ ఐటీ విద్యార్థి సి.వి.ఎస్. మహేంద్ర ప్రతిభ చాటారు. ఎన్‌పీటీఈఎల్--ఏపీఎస్‌సీహెచ్ఈ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ స్థాయి క్వాంటమ్ కంప్యూటింగ్ సర్టిఫికేషన్ ప్రోగ్రామ్‌లో సిల్వర్ మెడల్ సాధించి సంస్థకు గుర్తింపు తీసుకొచ్చారు. ఆయన ప్రతిభను గుర్తించిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ నెల 17న మహేంద్రను ఘనంగా సన్మానించారు.క్వాంటమ్ కంప్యూటింగ్, క్వాంటమ్ కమ్యూనికేషన్, క్వాంటమ్ టెక్నాలజీ వంటి అభివృద్ధి చెందుతున్న సాంకేతిక రంగాలపై మహేంద్రకు ఉన్న ఆసక్తి, ఆయా రంగాల్లో సాధిస్తున్న నైపుణ్యం ఈ విజయానికి దోహదపడింది. జాతీయ స్థాయి సర్టిఫికేషన్‌లో సిల్వర్ మెడల్ సాధించడం ద్వారా ఆర్‌కే వ్యాలీ విద్యార్థుల ప్రతిభను మరోసారి చాటిచెప్పారు.మహేంద్ర సాధించిన ఘనతను పురస్కరించుకుని బుధవారం ఆర్‌కే వ్యాలీ ట్రిబుల్ ఐటీలో అభినందన కార్యక్రమం నిర్వహించారు. డైరెక్టర్ ప్రొఫెసర్ జి. విజయ ప్రకాశ్ ఆధ్వర్యంలో విశ్వవిద్యాలయ పాలకవర్గం, అధ్యాపకులు మహేంద్రను అభినందించారు.ఈ సందర్భంగా డైరెక్టర్ ప్రొఫెసర్ జి. విజయ ప్రకాశ్ మాట్లాడుతూ.. మహేంద్ర సాధించిన విజయం సంస్థకు గర్వకారణమన్నారు. విద్యార్థి భవిష్యత్తులో అకడమిక్, పరిశోధన, సాంకేతిక రంగాల్లో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. మహేంద్ర విజయం తోటి విద్యార్థులకు స్ఫూర్తినిస్తుందని పేర్కొన్నారు. క్వాంటమ్ టెక్నాలజీ వంటి భవిష్యత్ రంగాలపై విద్యార్థులు ఆసక్తి పెంచుకుని పరిశోధనలు, నూతన ఆవిష్కరణల దిశగా ముందుకు సాగాలని అధ్యాపకులు సూచించారు.కార్యక్రమంలో అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డా. పి. రవికుమార్, డీన్--అకడమిక్స్ డా. రమేష్ డౌంకర్ కైలాష్, క్వాంటమ్ టెక్నాలజీస్ కోఆర్డినేటర్ డా. ఎం. భాస్కరయ్యతో పాటు పలువురు అధ్యాపకులు పాల్గొని మహేంద్రను అభినందించారు. భవిష్యత్ సాంకేతిక రంగాల్లో మరిన్ని విజయాలు సాధించి విశ్వవిద్యాలయానికి, దేశానికి పేరు తీసుకురావాలని వారు ఆకాంక్షించారు.

# బ్రహ్మంగారిమఠం మఠాధిపతికి బంగారపు అంగుళీకం అందజేసిన తాడిగొట్ల వీరారెడ్డి కుటుంబ సభ్యులు



బ్రహ్మం గారి మఠం కదిలించే వార్త ఆగస్టు 19 జగద్గురు శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామివారి మఠం ప్రాంగణంలో నూతనంగా నిర్మించిన కళ్యాణ మండప నిర్మాణ దాతలైన వైఎస్ఆర్ జిల్లా, పెద్దపుత్త గ్రామానికి చెందిన కీర్తిశేషులు తాడిగొట్ల వీరారెడ్డి కుటుంబ సభ్యులు మఠానికి బంగారు ఉంగరాన్ని బహుకరించారు.బుధవారం వీరారెడ్డి కుటుంబ సభ్యులు మఠాన్ని దర్శించుకుని, ప్రస్తుత మఠాధిపతి శ్రీ వీరధర్మజ వెంకటాద్రి స్వాములవారికి అంగుళీకం (బంగారపు ఉంగరం) కానుకగా అందజేశారు. మఠాధిపతి వారికి ఆశీస్సులు అందించి శాలువాతో సత్కరించారు. స్వామివారి కళ్యాణ మండప నిర్మాణానికి తోడ్పడటమే కాకుండా, ఇలా భక్తిశ్రద్ధలతో స్వామివారికి కానుక సమర్పించిన వీరారెడ్డి కుటుంబ సభ్యులను ఈ సందర్భంగా మఠం నిర్వాహకులు, గ్రామస్తులు అభినందించారు.

# చంద్రబాబు కు లోకేష్ కు కృతజ్ఞతలు

**-వడ్డెర డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ గండికోట వెంకటసుబ్బయ్య**



కడప ఆగస్టు 19 కదిలించే వార్త

వడ్డెర్ల సామాజిక ముద్దుబిడ్డ అయిన దళవాయి రమాదేవికి ఎమ్మెల్సీ పదవి కట్టబెట్టినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో పాటు యువనేత నారా లోకేష్‌లకు కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నామని వడ్డెర వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ వెంకట సుబ్బయ్య తెలిపారు. బుధవారం ఈ సందర్భంగా కడప నగరంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వెంకట సుబ్బయ్య మాట్లాడారు. ప్రస్తుతం రాష్ట్రంలో గవర్నర్ కోటా రెండు ఎమ్మెల్సీ స్థానాలు ఖాళీ అయ్యాయ్యాయన్నారుఅందులో ఒక స్థానాన్ని గత ఎన్నికల సందర్భంగా యువనేత నారా లోకేష్ చేపట్టిన పాదయాత్రలో ఇచ్చిన హామీ మేరకు దళవాయి రమాదేవికి కేటాయించారన్నారు. ఈ అంశాన్ని రాష్ట్రంలోని వడ్డెర్ల సామాజికవర్గం స్వాగతిస్తోందన్నారు. అలాగే కడపజిల్లాకు చెందిన తనను వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్‌గా నియమించడంపై కూడా సీఎం చంద్రబాబుతోపాటు మంత్రి నారాలోకేష్, క డప ఎమ్మెల్యే మాధవీరెడ్డి, టీడీపీ జోనల్ కో ఆర్డినేటర్ శ్రీనివాసులురెడ్డికి కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నామన్నారు. తమ ఊపిరి ఉన్నంతవరకు టీడీపీ వెంటే నడుస్తూ పార్టీ బలోపేతానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తామని మీడియా ముఖంగా తెలియజేస్తున్నామన్నారు. అనంతరం వడ్డెర సంఘ నాయకులు దళవాయి రమాదేవి కృషి చేస్తూ గుర్తించడంపై ప్రభుత్వ పెద్దలకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వడ్డెర్ల సంఘ ప్రతినిధులు గంప వెంకటసుబ్బయ్య, గంప వీరయ్య, బత్తల వెంకటేశు, రమణ, వేముల వెంకటసుబ్బయ్య, విడు కొట్టు హరికృష్ణ, బండాల మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

# బసిరెడ్డి లా కాలేజీ గుర్తింపు రద్దు చేయాలి.

**-పి ఎస్ యు రాష్ట్ర కార్యదర్శి కె.సుబ్బరాయుడు**



కడప, ఆగస్టు 19: కదిలించే వార్త

ప్రభుత్వ నిబంధనలు, ప్రమాణాలు పాటించలేదనే ఆరోపణలు ఎదుర్కొంటున్న బసిరెడ్డి లా కాలేజీ గుర్తింపును రద్దు చేయాలని కోరుతూ పీయుఎస్ రాష్ట్ర కార్యదర్శి కె. సుబ్బరాయుడు ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్యామండలి సెక్రటరీ బి. తిరుపతి రావును మంగళగిరిలో కలిసి వినతి పత్రం సమర్పించారు. బుధవారం ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తు న్నారని ఆరోపణలు ఉన్నాయని తెలిపారు."గ్యారంటీ పాస్ స్కీమ్" పేరుతో ఇతర రాష్ట్రాల విద్యార్థులను ఆకర్షిస్తున్నారనే ఫిర్యాదులు, కొందరు విద్యార్థులు ఇతర ప్రాంతాల్లో ఉద్యోగాలు చేస్తూ రెగ్యులర్‌గా న్యాయ విద్య అభ్యసిస్తున్నారనే ఆరోపణలపై సమగ్ర విచారణ జరపాలని కోరారు. నిబంధనల ఉల్లంఘనలు నిర్ధారణ అయితే కళాశాల గుర్తింపును రద్దు చేయాలని సుబ్బరాయుడు డిమాండ్ చేశారు.

# కమల్ అమృత్ వాణి-232



స్వావలంబనమేవాస్తి జీవనస్య మహద్బలమ్ ।
పరాధీనస్య సౌఖ్యం తు క్షణికం భవతి మానవ ॥తాత్పర్యం.

స్వావలంబన మనిషికి ఆత్మవిశ్వాసాన్ని, స్వాతంత్ర్యాన్ని అందిస్తుంది.తన శ్రమపై నమ్మకం ఉన్నవాడు కష్టాలకు భయపడడు.

అవసరం లేకుండా ఇతరులపై ఆధారపడటం మనిషిని బలహీనుడిని చేస్తుంది.తన సామర్థ్యాన్ని గుర్తించి ముందుకు సాగాలి.చిన్న పనులను కూడా స్వయంగా చేసుకునే అలవాటు ఆత్మవిశ్వాసాన్ని పెంచుతుంది.

స్వావలంబి తన నిర్ణయాలను తానే తీసుకునే సామర్థ్యాన్ని కలిగి ఉంటాడు.శ్రమ, ఆత్మనిర్భరత విజయానికి బలమైన పునాదులు.

స్వావలంబనతో జీవించడమే గౌరవప్రదమైన జీవితానికి నిజమైన బలం.

-- కమలేకర్ నాగేశ్వర్ రావు 'కమల్'

# ఆర్ ఎస్ యు రాష్ట్రస్థాయి ప్లీనరీలను విజయవంతం చేయాలి

## - ఆర్ ఎస్ యు జిల్లా అధ్యక్షులు తొడెంధుల కొండయ్య



కడప ఆగస్టు 19 కదిలించే వార్త

ఈ నెల 24, 25, 26 తేదీల్లో రాజమండ్రిలో నిర్వహించనున్న ఆర్ ఎస్ యు రాష్ట్రస్థాయి ప్లీనరీ సమావేశాలను విజయవంతం చేయాలని ఆర్ ఎస్ యు జిల్లా అధ్యక్షుడు తోడెందుల కొండయ్య పిలుపునిచ్చారు. కడప పట్టణంలోని బీసీ హాస్టల్ ఆవరణలో ప్లీనరీ కరపత్రాలను బుధవారం ఆయన ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కొండయ్య మాట్లాడుతూ విద్యార్థులు, నిరుద్యోగుల సమస్యల పరిష్కారం, ప్రభుత్వ విద్యా వ్యవస్థ బలోపేతం కోసం ఆర్ ఎస్ యు నిరంతరం పోరాడుతోందన్నారు. ప్లీనరీలో గత ఏడాది ఉద్యమాలను సమీక్షించి, విద్యార్థులు, నిరుద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి భవిష్యత్ కార్యాచరణ రూపొందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి రాఘవ, నాయకులు దక్షేశ్వర్, వేదశివ, మహేంద్ర, సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మారై యంత్రానికి తరచూ రిపేర్లు -- రోగులకు ఇబ్బందులు

### - నగర కార్యదర్శి షేక్ మక్బుల్ భాష




కడప ఆగస్టు 19 కదిలించే వార్త

కడప ప్రభుత్వ ఆసుపత్రిలోని ఎమ్మారై (ఎంఆర్ఐ ) యంత్రం తరచూ రిపేర్లకు గురవుతుండటంతో రోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ నగర కార్యదర్శి షేక్ మక్బూల్ బాషా అన్నారు. బుధవారం ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ రిమ్స్ ఆసుపత్రిలో స్కానింగ్ కోసం వస్తున్న రోజులు పనులు వదులుకొని ఎక్కడెక్కడో నుంచి వేల రూపాయలు ఖర్చు చేసుకొని వస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు అత్యవసర పరీక్షల కోసం రోగులు ప్రైవేట్ దయాగ్నస్టిక్ కేంద్రాలను ఆశ్రయించి వేలాది రూపాయలు ఖర్చు చేయాల్సి వస్తోందన్నారు.ఎమ్మారై యంత్రం తరచూ ఎందుకు రిపేర్లకు గురవుతోందో, గతంలో ఎన్ని సార్లు మరమ్మతులు చేశారో, ఎంత ప్రజాధనం ఖర్చు చేశారో వెల్లడించాలని డిమాండ్ చేశారు. తక్షణమే యంత్రాన్ని మరమ్మతు చేయడంతో పాటు అవసరమైతే నూతన ఎమ్మారై పరికరాన్ని ఏర్పాటు చేసి, ప్రభుత్వ ఆసుపత్రిలో నిరంతరాయంగా సేవలు అందించాలని కోరారు. రోగులకు సరైన సమాచారం అందించేందుకు సిబ్బందిని నియమించి, ఎమ్మారై విభాగంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

## రాష్ట్రాభివృద్ధికి విశ్వవిద్యాలయాలలో నాణ్యమైన విద్య బోధన అవసరం






కదిలించే వార్త :-రణస్థలం

ఆగస్టు - 19,అసంబ్లీలో గళం విప్పిన ఎచ్చర్ల శాసన సభ్యులు ఎన్ ఈ ఆర్రాష్ట్రంలో ఉన్నటువంటి విశ్వవిద్యాలయాలలో అనుభవజ్ఞులైన అధ్యాపకులు ను ఏర్పాటుచేసి నాణ్యమైన విద్యను అందిస్తే విద్యాప్రమాణాలు అభివృద్ధితో పాటు మన రాష్ట్ర ఆదాయవనరులు కూడా పెరుగుతాయని ఈ రోజు నిర్వహించే అసెంబ్లీ సమావేశాల్లో ఎచ్చర్ల శాసన సభ్యులు గౌరవ శ్రీ నడుకుదిటి ఈశ్వరరావు ఎన్ ఈ ఆర్ తన అభిప్రాయాన్ని సభకు వివరించారు."ఉన్నత విద్య బలోపేతానికి మరో ముందడుగు వేయవలసిన అవసరం ఉందన్నారు.ఈరోజు అసెంబ్లీ సమావేశాల్లో హయ్యర్ ఎడ్యుకేషన్ అమెండ్మెంట్ బిల్లుపై మాట్లాడే అవకాశం లభించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు.ఆంధ్రప్రదేశ్లో యూనివర్సిటీలను మరింత బలోపేతం చేయడంతో పాటు, ప్రైవేట్ యూనివర్సిటీల ఫీజుల నియంత్రణ, సమర్థవంతమైన మానిటరింగ్ వ్యవస్థ, పూర్తిస్థాయి పర్మినెంట్ బోధనా సిబ్బంది నియామకంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సభలో గౌరవ స్పీకర్ గారి దృష్టికి ఎన్ ఈ ఆర్ తీసుకు వెళ్లారు. గౌరవ ప్రధాని వారి వికసిత్ భారత్, విజన్-2047, గౌరవ ముఖ్యమంత్రి వారి విజన్ - 2047, లక్ష్యాల సాధనకు ఉన్నత విద్య ఎంతో కీలకమన్నారు, గౌరవ మంత్రివర్యులు శ్రీ నారా లోకేష్ గారు తీసుకొచ్చిన ఈ అమెండ్మెంట్ బిల్లుకు నా సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నానన్నారు.విశ్వవిద్యాలయాల అభివృద్ధి కి పెద్ద పెద్ద భవనాలు నిర్మించడం తో పాటు మంచి విద్యావంతులైన అధ్యాపకులను శాశ్విత ప్రాతిపదకంలో నియమించి నాణ్యమైన బోధన అందిస్తే విదేశాలనుండి విద్యార్థులు మన రాష్ట్రం వైపు అడుగులు వేస్తారని ఆయన సభలో ఆశా భావం వ్యక్తంచేశారు. దీని కారణంగా మన రాష్ట్రంలో కూడా ఆదాయ వనరులు గణనీయంగా పెరుగుతాయని ఆయన అన్నారు. విశ్వ విద్యాలయాలలో ప్రైవేటు పెట్టుబడులకు అవకాశాలు కల్పించి కమిటీలు వేసి సరైన పర్యవేక్షణ ఏర్పాటు చేస్తే మనరాష్ట్రంలో ఉన్న విశ్వవిద్యాలయాలు కు ప్రపంచస్థాయి గుర్తింపు వచ్చే అవకాశాలు మెండుగా ఉంటాయన్నారు. పలు విశ్వవిద్యాలయాలు లో వారి ఇష్టాను సారం నిబంధనలు పాటించకుండా అధ్యాపకులను నియమించడం కారణంగా విద్యా ప్రమాణాలు స్థాయి తగ్గడం తో పాటు ఆయా విశ్వవిద్యాలయాల పేరు ప్రఖ్యాతలు దిగజారు చున్నాయన్నారు. అందుకే మనరాష్ట్రాల నుండి విద్యావంతులైన విద్యార్థులు ఉన్నత విద్య కి విదేశాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడుతుందన్నారు. దీని కారణంగా కోట్లది రూపాయల ఆదాయం విదేశాలకు వెళ్లి పోతుందని ఆయన అన్నారు. ఉన్నత విద్యా విషయమై మన విద్యార్థులు మనరాష్ట్రంలోనే చదువుకొనేందుకు అవకాశం కల్పించాలని ఆయన కోరారు.

# పులివెందుల మున్సిపాలిటీ విజయం తెదేపా నెరవేరని కల

**-రెండు నెలలలో మున్సిపల్, స్థానిక ఎన్నికలు నిర్వహించే ధైర్యం చంద్రబాబుకు లేదు**

**-మాజీ మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, సింహాద్రిపురం మండల అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి**



పులివెందుల కదిలించే వార్త ఆగస్టు 19

రానున్న మున్సిపల్ ఎన్నికల్లో పులివెందుల మున్సిపాలిటీ కైవసం చేసుకుంటామంటున్న తెలుగుదేశం పార్టీ నేతల నెరవేరని కల అని, రానున్న రెండు నెలల కాలంలో మున్సిపల్ ఎన్నికలు జరిపే ధైర్యం చంద్రబాబుకు లేదని పులివెందుల మున్సిపల్ మాజీ చైర్మన్ వరప్రసాద్ మరియు సింహాద్రిపురం వైకాపా మండల అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం మాజీ ముఖ్యమంత్రి జగన్ క్యాంపు కార్యాలయం నందు మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ చిన్నప్ప, మైనార్టీ నేత రసూల్, మాజీ కోఆప్షన్ సభ్యుడు చంద్రమౌళి మరియు ఇతర నేతల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో బీటెక్ రవి వ్యాఖ్యలపై వారు మండిపడుతూ రానున్న మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి వైయస్ కుటుంబీకులు భయపడడం తెదేపా నైతిక విజయం అంటున్న వ్యాఖ్యలు నిజం కాబోవని, రాష్ట్రంలో రానున్న మున్సిపల్ ఎన్నికల కోసం రాష్ట్ర ప్రజలతో పాటు వైకాపా నేతలు కూడా ఎదురుచూస్తున్నారని, సర్ ద్వారా నిర్వహించిన ఎన్నికల వివరాలతో లేదా 2026 ఓటర్ లిస్టు వివరాలతో ఎన్నికలకు వెళ్తారో అర్థం కాని పరిస్థితులు కలవని, అదేవిధంగా 54% బీసీలకు ప్రాధాన్యమస్తామంటూ చంద్రబాబు చేస్తున్న బూటకపు మాటలను బీసీలు నమ్మే పరిస్థితుల్లో లేరని, అలాంటి 54% చట్ట సవరణకు సంబంధించి కేంద్రమే చేయాలని ఎన్నికల జరగాల్సిన పరిస్థితి వస్తే కోర్టుకు వెళ్లి ఎన్నికలను వాయిదా వేసే పరిస్థితి తీసుకు వస్తారన్నారు.

**తెదేపా నేతలు చేసిన అభివృద్ధి పనులు నాలుగు చెబితే చాలు:**

కూటమి ప్రభుత్వ హయాంలో పులివెందుల నియోజకవర్గంలో ప్రభుత్వ హయాంలో చేసిన అభివృద్ధి పనులను నాలుగు చెబితే చాలని, నిందలతో అవినాష్ రెడ్డి నామస్మరణను బీటెక్ రవి చేస్తున్నారని శ్రీకాంత్ రెడ్డి పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వ హయాంలో జిల్లా అభివృద్ధి కోసం అనునిత్యం కృషి చేస్తున్న జిల్లా ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి అని, జిల్లాలో వివిధ రైళ్ల నిలుపుదల కోసం సంబంధిత అధికారులకు వినతి అందించి సానుకూల ఫలితాలు రాబట్టారని, అదేవిధంగా గతంలో తెదేపా నిర్లక్ష్యం కారణంగా మూతపడినటువంటి కడప విమానాశ్రయాన్ని పునరుద్ధరించారని, నేడు కూడా జమ్మలమడుగు మరియు పులివెందుల రైతాంగం కోసం మరియు చిత్రావతి రిజర్వాయర్లలో నీటి నిలువలకు సంబంధించి సమీక్షించారని, గతంలో కూడా ముద్దనూరు నుండి కోడికొండ చెక్ పోస్ట్ పోస్ట్ వరకు రాష్ట్ర నిధులతో నిర్మించే రోడ్డు నిర్మాణ పనులను కేంద్ర ప్రభుత్వానికి మళ్ళించి పనులు నిర్వహించడం జరుగుతుందని, అలాంటి పనులను ఏ మేరకు మీరు చేపట్టారో తెలియజేయాలని, అధికారంలో ఉంటూ మీరు చేసే చర్యలను మరియు మాటలను ప్రజలు అసహ్యించుకుంటున్నారని, జిల్లా అభివృద్ధిలో అవినాష్ రెడ్డి పాత్ర ఏ మేరకు ఉన్నదో ప్రజలకు తెలుసునని, నియోజవర్గ అభివృద్ధిపై కనీసం రాష్ట్ర మంత్రులు పర్యటిస్తే సమస్యలు విన్నవించే ప్రయత్నం కూడా చేయలేదని కాబట్టి ఇకనైనా బీటెక్ రవి పులివెందుల ఇన్చార్జిగా పులివెందుల అభివృద్ధిపై ఉన్న క్లారిటీని ప్రజలకు తెలియజేయాలని హితువు పలికారు. ఈ కార్యక్రమంలో వైకాపా నేతలు తదితరులు పాల్గొన్నారు

# డబ్బులు ఇస్తే ఉద్యోగం ఖాయం- చెప్పే మోసగాళ్లను నమ్మవద్దు

**-మోసాలపై పోలీసులకు సమాచారం అందించి సహకరించండి**

**-ఇద్దరు నిందితుల అరెస్ట్--రూ.8,00,000/- నగదు స్వాధీనం**

**-బాధితులకు సత్వర న్యాయం**

ఉద్యోగం ఇప్పిస్తామని డబ్బులు అడిగేవారు వంద శాతం మోసగాళ్లేనని గమనించాలని, యువత డబ్బులు ఇచ్చి మోసపోవద్దని పులివెందుల అర్బన్ శ్రీరామ్ పేర్కొన్నారు.కడప జిల్లా ఎస్పీ నచ్చికేత్ విశ్వనాథ్, ఆదేశాల మేరకు, పులివెందుల ఎస్ డి పి ఓ , బి. మురళిలి పర్యవేక్షణలో, పులివెందుల అర్బన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉద్యోగాలు ఇప్పిస్తామని నమ్మించి ప్రజలను మోసం చేసిన రెండు వేర్వేరు కేసుల్లో ఇద్దరు నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు. పులివెందుల పులివెందుల అర్బన్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ కె రామ్ ఆధ్వర్యంలో,ఎస్ ఐ మధుసూదన్ రెడ్డి, ఎస్ ఐ . తిమోతి మరియు సిబ్బంది కలిసి పులివెందుల పోలీస్ స్టేషన్ Cr.No.23/2025 ఖ/ం 420 భాజ మరియు జతీ.చీశీ.203/2025 ఖ/ం 420 భాజ కేసులలో నిందితుల కదలికలపై వచ్చిన విశ్వసనీయ సమాచారంతో నిఘా ఏర్పాటు చేశారు.ఈ క్రమంలో 18 వ తేదీ సాయంత్రం 06.00 గంటలకు మరియు 07.00 గంటలకు, పులివెందుల మండలం కనంపల్లి చెక్పోస్ట్ మరియు కదిరి చెక్పోస్ట్ వద్ద నిందితులను గుర్తించి, పెద్దమనుషుల సమక్షంలో అరెస్ట్ చేశారు.అరెస్ట్ అయిన నిందితులు నామల జన ప్రకాష్ రావు, వయస్సు 42 సంవత్సరాలు, తండ్రి నామల సత్యనారాయణ, D.No.10-34, శ్రీనివాస నగర్, కొమ్మాది రోడ్,పి ఎమ్ పాలెం, కొమ్మాది, విశాఖపట్నం రూరల్, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్.క్రిష్ణయ్య మహేష్ ఏ వీరస్వామి క్రిష్ణ, వయస్సు 36 సంవత్సరాలు, వృత్తి: ప్రైవేట్ ఉద్యోగం, బత్తలవల్లం గ్రామం, వరదయ్యపాలెం మండలం, తిరుపతి జిల్లా.అరెస్ట్ చేసిన ఇద్దరు నిందితులను పులివెందుల న్యాయస్థానం ఎదుట హాజరుపరచడం జరిగింది.

**కేసు వివరాలు**

**ఇన్ఫోసిస్ కంపెనీలో ఉద్యోగం పేరుతో మోసం -- Cr.No.23/2025 420 IPC:**

నిందితుడు నామల జన ప్రకాష్ రావు, ఫిర్యాదుదారు వెన్నపూస మల్లికార్జున రెడ్డి, వయస్సు 48 సంవత్సరాలు, తండ్రి నాగ సుబ్బారెడ్డి, రుషి కాలనీ, పులివెందుల పట్టణం వారికి ఇన్ఫోసిస్ కంపెనీలో ఉద్యోగం ఇప్పిస్తానని నమ్మబలికి డబ్బులు తీసుకున్నాడు.డబ్బులు తీసుకున్న అనంతరం ఉద్యోగంలో చేరే అపాయింట్మెంట్ ఆర్డర్ ఇస్తానని పదేపదే వాయిదా వేస్తూ, చివరకు ఫిర్యాదుదారుని ఫోన్ నంబర్ను బ్లాక్ చేసి, తన నివాసాన్ని ఖాళీ చేసి వెళ్లిపోయాడు. దీంతో నిందితుడు ఉద్యోగం ఇప్పిస్తానని నమ్మించి మోసం చేసినట్లు ఫిర్యాదుదారుడు గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేశాడు.ఈ సంఘటన 25.07.2019 కు పూర్వం పులివెందుల పట్టణంలోని రుషి కాలనీలో జరిగింది. ఈ విషయమై 22.01.2025 సాయంత్రం 05.00 గంటలకు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయబడింది.. రైల్వే శాఖలో ఉద్యోగం పేరుతో మోసం -- జతీ.చీశీ.203/2025 420 IPC:నిందితుడు క్రిష్ణయ్య మహేష్, ఫిర్యాదుదారు ఎస్లావత్ జనార్ధన్ నాయక్, వయస్సు 40 సంవత్సరాలు, తండ్రి రాము నాయక్, ఎస్ టి-సుగాలి, పులివెందుల పట్టణం వారికి మరియు వారి అన్న ఈ . బాలు నాయక్, బాలు నాయక్ కుమారుడు సాయి కుమార్లకు రైల్వే శాఖలో ఉద్యోగాలు ఇప్పిస్తానని నమ్మబలికాడు.నిందితుడి తప్పుడు మరియు మోసపూరిత హామీలను నమ్మిన ఫిర్యాదుదారు, నిందితుడి డిమాండ్ మేరకు ప్రాసెసింగ్ ఫీజు పేరుతో మొత్తం రూ.2,00,000/- నిందితుడికి బదిలీ చేశాడు. అనంతరం ఉద్యోగం ఇప్పించకుండా మోసం చేశాడు.ఈ సంఘటన 02.10.2023 నుండి 10.10.2023 మధ్యకాలంలో పులివెందుల పట్టణంలో జరిగింది. ఈ విషయమై 24.03.2025 మధ్యాహ్నం 03.00 గంటలకు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయబడింది.రూ.8 లక్షల నగదు స్వాధీనందర్యాప్తులో భాగంగా నిందితుల వద్ద నుండి రూ.8,00,000/- నగదు చట్ట ప్రకారం స్వాధీనం చేసుకొని బాదితులకు సత్వర న్యాయం చేయడం జరిగినది



**పోలీస్ వారి సూచనలు:**

ప్రజలు అప్రమత్తంగా ఉండి, "డబ్బులు ఇస్తే ఉద్యోగం ఖాయం" అని చెప్పే మోసగాళ్లను నమ్మకుండా, ఇలాంటి మోసాలపై పోలీసులకు సమాచారం అందించండి .మీకు తెలిసిన వ్యక్తి లేదా బంధువు "నాకు పెద్ద అధికారులతో పరిచయం ఉంది, ఉద్యోగం ఇప్పిస్తాను" అని చెప్పినా, ఆధారాలు లేకుండా నమ్మి డబ్బులు ఇవ్వవద్దు"ఉద్యోగం కోసం డబ్బులు ఇవ్వొద్దు -- మోసగాళ్ల చేతిలో మీ భవిష్యత్తును పెట్టొద్దు అని సూచనలు సలహాలు అందించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# ఆధారాలు ఉంటే చూపించండి.. లేదంటే చట్టపరమైన చర్యలు తప్పవు

**-కమ్మవారిపల్లె భూ వివాదంపై ముద్దుకృష్ణమనాయుడు ఆగ్రహం**

**-నాలుగు తరాలుగా 14 మంది భౌతికకాయాలను ఖననం చేసిన స్థలమది**

**-నకిలీ డికేటీ, ఆర్ఎస్ఆర్ ట్యాంపరింగ్‌లతో అబండాలు వేస్తున్నారని ధ్వజం**



బ్రహ్మంగారి మఠం కదిలించే వార్త ఆగస్టు 19

రాజకీయ కక్ష సాధింపులో భాగంగానే తమపై అసత్య, నిరాధార ఆరోపణలు చేస్తున్నారని, తప్పు చేసినట్లు నిరూపిస్తే ఏ విచారణకైనా సిద్ధమని కమ్మవారి పల్లి గ్రామానికి చెందిన ముద్దుకృష్ణమనాయుడు వారి కుటుంబ సభ్యులు స్పష్టం చేశారు. బుధవారం స్థానిక బ్రహ్మంగారిమఠంలోని బ్రహ్మంగారి పార్కులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.కమ్మవారిపల్లె గ్రామంలో గత కొన్ని రోజులుగా నడుస్తున్న వారసత్వ భూ వివాదంపై ఆయన స్పందిస్తూ... దిరశవంచ రెవెన్యూ పరిధిలోని సర్వే నంబర్లు 818, 819 భూములు తమ పూర్వీకుల నుంచి వస్తున్నాయని తెలిపారు. నాలుగు తరాలుగా తమ కుటుంబానికి చెందిన 14 మంది భౌతికకాయాలను అదే స్థలంలో ఖననం చేశామని, సమాధులు కూడా నిర్మించుకున్నామని వివరించారు.

**రాజకీయ కక్ష సాధింపులే ధ్యేయం**

2019 నుండి వైకాపాకు చెందిన కొందరు వ్యక్తులు, (ప్రస్తుతం టిడిపి లో) ఉండే కొందరు రాజకీయ కక్షలతో తమ స్వాధీనంలో ఉన్న భూమిని ఆక్రమించుకోవడానికి కుట్రలు పన్నుతున్నారని ఆరోపించారు. గతంలో న్యాయం కోసం యత్నించిన సమయంలో తనపై దాడి చేసి, తిరోగమనంగా తనపైనే హత్యాయత్నం కేసు నమోదు చేయించారని వాపోయారు. తమ సోదరుడి సమాధిని ధ్వంసం చేసిన వారిపై కోర్టు ద్వారా కేసులు కూడా నమోదయ్యాయని గుర్తుచేశారు. ఇటీవల మళ్లీ తమ భూమిలోని చెట్లను తొలగిస్తూ, చదును చేస్తూ అక్రమ ఆక్రమణలకు తెగబడుతున్నారని మండిపడ్డారు.

**అక్రమ పత్రాలతో తప్పుడు ప్రచారాలు**



ఎదుటివారిపై నిందలు వేస్తున్న కొమ్మినేని మాధవ, మాదాల సుబ్బయ్య, కొమ్మినేని బాలయ్య, సుభాష్ చంద్ర తదితరులు అనేక అక్రమాలకు పాల్పడ్డారని ముద్దుకృష్ణమ ఆరోపించారు.కోర్టుకు సమర్పించిన పత్రాల్లో వేర్వేరు సర్వే నంబర్లకు వేర్వేరు తండ్రుల పేర్లను నమోదు చేస్తూ, చివరికి తల్లి పేరును కూడా మార్చి కొమ్మినేని మాధవ నకిలీ డికెటి పత్రాలు సృష్టించారని విమర్శించారు.మాదాల సుబ్బయ్య అనే వ్యక్తి దిరశవంచ పొలంలో సర్వే నంబరు 781-3కి సంబంధించి ఆర్ఎస్ఆర్ ట్యాంపరింగ్ చేసి, 1.96 సెంట్ల భూమిని ఏకంగా 11.96 సెంట్లుగా మార్చుకుని అడంగల్‌లో అక్రమ నమోదులు చేసుకున్నారని ఆరోపించారు.

**ఆధారాలు ఉంటే నిరూపించండి**

తాము చట్టాన్ని, న్యాయాన్ని గౌరవించే వ్యక్తులమని, గ్రామంలో ప్రశాంత వాతావరణం దెబ్బతినకుండా ఉండాలంటే ఎవరైనా సరే చట్టప్రకారమే ముందుకు వెళ్లాలని సూచించారు. తాము ఎవరి ఇళ్లనూ ఆక్రమించుకోలేదని, తనపై లేనిపోని అబండాలు వేస్తున్న కొమ్మినేని బాలయ్య వద్ద ఆధారాలు ఉంటే మీడియా సమక్షంలో చూపించాలని, లేకపోతే ఆయనపై చట్టపరంగా చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సమావేశంలో కమ్మవారి పల్లె గ్రామానికి చెందిన పలువురు పాల్గొన్నారు.

# డ్రోన్ నిఘాతో అసాంఘిక కార్యకలాపాలకు చెక్

**-వేంపల్లెలో పలు ప్రాంతాల్లో డ్రోన్ బీట్.. జూదం, బహిరంగ మద్యపానంపై ప్రత్యేక నిఘా**



వేంపల్లె ఆగస్టు 19 (కదిలించే వార్త):

జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు వేంపల్లి పట్టణంలో అసాంఘిక కార్యకలాపాల నియంత్రణకు పోలీసులు డ్రోన్ బీట్ నిర్వహించినట్లు వేంపల్లె సీఐ టీ. నరసింహులు తెలిపారు. జూదం, బహిరంగంగా మద్యం సేవించడం, ఇతర చట్టవిరుద్ధ కార్యకలాపాలను అరికట్టేందుకు పట్టణంలోని సమస్యాత్మక ప్రాంతాలపై ఆకాశం నుంచి నిఘా కొనసాగిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. బృందావన్ కాలనీ , డిగ్రీ కాలేజీ రోడ్డు, గాంధీ రోడ్డు, పాపాగ్ని నదీ పరివాహక ప్రాంతాల్లో డ్రోన్ ద్వారా ప్రత్యేక పర్యవేక్షణ చేపట్టినట్లు సీఐ తెలిపారు. జనసంచారం తక్కువగా ఉండే ప్రాంతాలు, తోటలు, ఖాళీ ప్రదేశాల్లో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిని గుర్తించేందుకు డ్రోన్ నిఘా ఉపయోగపడుతుందని చెప్పారు.ఇటీవల కత్తులూరు గ్రామంలోని చీని తోటలో డ్రోన్ నిఘా ద్వారా పేకాట ఆడుతున్న ఐదుగురిని పోలీసులు పట్టుకుని నగదు, పేకముక్కలు స్వాధీనం చేసుకున్న విషయాన్ని సీఐ నరసింహులు తెలిపారు. ఇదే తరహాలో పట్టణ పరిధిలో ఎక్కడైనా జూదం, బహిరంగ మద్యపానం లేదా ఇతర అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.వేంపల్లి పట్టణంలో శాంతిభద్రతల పరిరక్షణకు నిరంతరం ప్రత్యేక నిఘా కొనసాగిస్తామని, ప్రజలకు ఇబ్బంది కలిగించే అసాంఘిక కార్యకలాపాలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని సీఐ టీ. నరసింహులు స్పష్టం చేశారు.



## పార్టీ బలోపేతమే లక్ష్యంగా ముందుకు సాగాలి
### -లింగాల బీజేవైఎం నూతన కార్యవర్గం ప్రకటన



లింగాల కదిలించే వార్త ఆగస్టు 19: లింగాల మండల భారతీయ జనతా యువమోర్చా (బీజేవైఎం ) నూతన కమిటీని ప్రకటించినట్లు బీజేపీ యువమోర్చా జిల్లా వైస్ ప్రెసిడెంట్ ఐ.వాజపేయి నాయుడు తెలిపారు.జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దాసరి భాను ప్రకాష్, బీజేపీ అసెంబ్లీ ఇన్‌ఛార్జ్ పి.మహేశ్వర్ రెడ్డి నాయకత్వంలో ఈ నియామకాలు చేపట్టినట్లు ఆయన పేర్కొన్నారు.బీజేపీ సిద్ధాంతాలను క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్తూ యువతను పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా భాగస్వామ్యం చేయడమే లక్ష్యంగా ఈ కమిటీ పనిచేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ?నవీన్ కుమార్ (బీజేపీ మండల అధ్యక్షుడు)తిరుపాల్ రెడ్డి (సీనియర్ నాయకుడు)?ఎన్.లక్ష్మయ్య (జిల్లా కార్యవర్గ సభ్యుడు)గంగనపల్లి ఓబుల్ రెడ్డి (తొండూరు మండల అధ్యక్షుడు)?నరేంద్ర రెడ్డి (బీజేవైఎం అధ్యక్షుడు)?వినయ్ రెడ్డి (ప్రధాన కార్యదర్శి)?విష్ణు యాదవ్ (జిల్లా ఓబీసీ మోర్చా కార్యదర్శి)గుణకనపల్లి రాజశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన కమిటీ సభ్యులకు పలువురు నేతలు అభినందనలు తెలియజేస్తూ,సంస్థాగత బలోపేతానికి శక్తివంచన లేకుండా కృషి చేయాలని సూచించారు.

## ప్రభుత్వ పథకాలతో మహిళలు ఉన్నత స్థాయికి ఎదగాలి
### -ఎంపీడీవో రామచంద్రారెడ్డి



బ్రహ్మంగారిమఠం కదిలించే వార్త ఆగస్టు 19

ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రతీ మహిళ సద్వినియోగం చేసుకుని సమాజంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఎంపీడీవో రామచంద్రారెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం బ్రహ్మంగారిమఠం మండల పరిధిలోని సోమిరెడ్డిపల్లె వివో 6 గ్రామ సమాఖ్య సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మహిళా సాధికారత సాధించడమే లక్ష్యంగా ప్రభుత్వం అనేక రకాల ప్రోత్సాహకాలను, రుణాలను అందిస్తోందన్నారు. స్వయం సహాయక సంఘాల ద్వారా పొందే ఆర్థిక సాయంతో స్వయం ఉపాధి మార్గాలను ఎంచుకుని ఆర్థిక పురోగతి సాధించాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతీ మహిళా ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలపై అవగాహన పెంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వెలుగు ఏపీఎం సుబ్బరాయుడు, సీసీ దశరథరామిరెడ్డిలతో పాటు స్థానిక గ్రామ సమాఖ్య ప్రతినిధులు, పొదుపు సంఘాల మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీతోనే బీసీలకు రాజ్యాధికారం..ఇది మరోసారి నిరూపితమైంది
### -స్థానిక సంస్థల్లో 34 శాతం రిజర్వేషన్ పై టీడీపీ నేతల సంబరాలు
### -ముఖ్యమంత్రి చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం
### -జగన్ రెడ్డి బీసీలకు రిజర్వేషన్లకు 24శాతానికి తగ్గించారని ఆగ్రహం



అనంతపురం, కదిలించే వార్త, ఆగస్టు 19 :

తెలుగుదేశం పార్టీతోనే బీసీలకు రాజ్యాధికారం సాధ్యమని.. తాజాగా ముఖ్యమంత్రి చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ఇది మరోసారి నిరూపితం చేసిందని.. అనంతపురం అర్బన్ నియోజకవర్గ టీడీపీ నాయకులు, బీసీ విభాగం నేతలు అన్నారు. గ్రామీణ స్థానిక సంస్థల్లో 34 శాతం, పట్టణ స్థానిక సంస్థల్లో 33.33 శాతం చొప్పున బీసీలకు రిజర్వేషన్లు కల్పిస్తూ తీసుకున్న నిర్ణయంపై వారు సంబరాలు చేసుకున్నారు. అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సూచన మేరకు వారు టవర్ క్లాక్ వద్ద చంద్రబాబు చిత్రపటానికి టిడిపి నగర అధ్యక్షుడు సుధాకర్ అధ్యక్షతన పాలాభిషేకం చేశారు. బీసీలంతా ముక్తకంఠంతో ముఖ్యమంత్రి చంద్రబాబుకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ఎప్పటికీ చరిత్రలో ఉంటుందన్నారు. ఎన్నికల ముందు బీసీలకు ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నందుకు సీఎం చంద్రబాబు కి, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కి, మంత్రి లోకేష్ కి ధన్యవాదాలు తెలినారు. బీసీలు అన్నింటా ప్రాధాన్యత ఇవ్వాలని ఆ రోజు పరితపించారని.. ఎంతో మంది బీసీలను చట్టసభలకు పంపారన్నారు. అదే స్ఫూర్తితో సీఎం చంద్రబాబు కి బీసీలకు మొట్టమొదటిసారిగా 1995లో 34 శాతం రిజర్వేషన్లు అమలు చేశారని గుర్తుచేశారు. కానీ ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన గొడ్డలి పార్టీ నాయకుడు 2019లో బీసీ రిజర్వేషన్లలో కోత పెట్టి 34 శాతం నుంచి 24 శాతానికి తగ్గించడంతో 16వేల మందికి పైగా బీసీలు పదవులకు దూరమయ్యారన్నారు. కానీ ముఖ్యమంత్రి చంద్రబాబు కి తాజాగా స్థానిక సంస్థల ఎన్నికల సమయంలోనే బీసీలకు 34శాతాన్ని మళ్లీ అమలు చేస్తామని చెప్పడం గొప్ప విషయమన్నారు. చంద్రబాబు గారి అధికారంలో ఉన్న ప్రతిసారీ బీసీలకు మేలు చేసేలా పాలన సాగిస్తున్నారని అన్నారు. తాజాగా గవర్నర్ కోటాలో ఇద్దరికి ఎమ్మెల్సీలుగా అవకాశం ఇస్తే.. ఇందులో ఒక బీసీ మహిళ అందునా వెనుకబడిన వడ్డెర కులానికి చెందిన మహిళకు అవకాశం కల్పించారన్నారు. అది కూడా ఒక సామాన్య కార్యకర్తగా ఉన్న మహిళకు అవకాశం కల్పించారన్నారు. ఇందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారికి అర్బన్ నియోజకవర్గ నేతలంతా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నగర అధ్యక్షుడు సుధాకర్ యాదవ్, ప్రధాన కార్యదర్శి ఫిరోజ్ అహ్మద్, రాష్ట్ర కార్యదర్శి సంగా తేజస్విని, రంగా, కార్పొరేషన్ డైరెక్టర్లు రంగాచారి, పిఎల్ఎన్ మూర్తి, పరమేశ్వర్, కడియాల కొండన్న, పోతుల లక్ష్మీనరసింహులు, బొమ్మినేని శివ, టిడిపి నాయకులు రంగా, మారుతి కుమార్ గౌడ్, గోపాల్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# చిన్న పత్రికల పరిరక్షణకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

- ఏపీడబ్ల్యూజేఎఫ్ రాయలసీమ జిల్లాల ఇంచార్జ్ జయరాజ్, జిల్లా ప్రధాన కార్యదర్శి రేపటి రామాంజినేయులు
- ఆంధ్రప్రదేశ్ మధ్యతరహా, చిన్న దినపత్రికలు అండ్ పీరియాడికల్స్ జర్నలిస్ట్ అసోసియేషన్ అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాల కమిటీల ఏకగ్రీవ ఎంపిక
- పెన్షన్, బీమాతో పాటు పలు సమస్యలు పరిష్కారించాలని డిమాండ్









అనంతపురం, కదిలించే వార్త, ఆగస్టు 19 :

ఆంధ్రప్రదేశ్ లోని అన్ని జిల్లాల నుంచి మధ్యతరహా, చిన్న పత్రికల పరిరక్షణ కోసం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాయలసీమ జిల్లాలు ఇన్చార్జి జయరాజ్, జిల్లా ప్రధాన కార్యదర్శి రేపటి రామాంజినేయులు డిమాండ్ చేశారు. బుధవారం ఉదయం అనంతపురం నగరంలోని ఆర్ అండ్ బీ అతిథి గృహంలో ఆంధ్రప్రదేశ్ మధ్యతరహా, చిన్న దినపత్రికలు అండ్ పీరియాడికల్స్ జర్నలిస్ట్ అసోసియేషన్ అనంతపురం, శ్రీ సత్యసాయి జిల్లాల నూతన కమిటీలను ఏపీడబ్ల్యూజేఎఫ్ నాయకుల ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అనంతపురం డీఎస్పీ చంద్రశేఖర్ హాజరై ఆంధ్రప్రదేశ్ మీడియం స్మాల్ డైలీ అండ్ పీరియాడికల్స్ జర్నలిస్ట్ అసోసియేషన్ లోగోను ఆవిష్కరించారు. విశిష్ట అతిథిగా ఏపీడబ్ల్యూజేఎఫ్ రాయలసీమ జిల్లాల ఇన్ ఛార్జి కవరకుంట్ల జయరాజ్, జిల్లా ప్రధాన కార్యదర్శి రేపటి రామాంజినేయులు హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఏపీడబ్ల్యూజేఎఫ్ జిల్లా కార్యదర్శి రేపటి రామాంజినేయులు మాట్లాడుతూ చిన్న, మధ్యతరహా పత్రికల పరిరక్షణకు, అలాగే అందులో పని చేస్తున్న జర్నలిస్టుల హక్కుల కోసం పని చేస్తామని చెప్పారు. మరోవైపు నూతన కమిటీ సభ్యులు మాట్లాడుతూ గతంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఇచ్చిన హామీ మేరకు మధ్యతరహా, చిన్న, ఇతర పత్రికలకు ప్రభుత్వం ఇచ్చే ప్రకటనలలో 30% వాటా ఉండేలా చూడాలన్నారు. పత్రికల ఎం పానల్మెంట్ సమస్యలు, ప్రభుత్వానికి సంబంధించిన వార్తల కవరేజీకి సంబంధించి మధ్యతరహా చిన్న పత్రికలకు తప్పనిసరిగా తగు ప్రతినిధ్యం కల్పించాలని కోరారు. సీనియర్ జర్నలిస్టులకు పెన్షన్, ప్రమాద బీమా కల్పించాలని కోరారు. వీటిని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సాధించే దిశగా పని చేస్తామని స్పష్టం చేశారు.

### అనంతపురం జిల్లా నూతన కమిటీ ఇదే..

గౌరవాధ్యక్షులుగా శంకర ప్రసాద్ (తెలుగోడు), జిల్లా అధ్యక్షుడిగా డాక్టర్ ఉద్దండం చంద్రశేఖర్ (ధర్మ విజేత), ఉపాధ్యక్షుడిగా లోకేష్ (అనంత కోకిల), రామాంజినేయులు (మనం), జోడు రమేష్ (కదిలించే వార్త), ప్రధాన కార్యదర్శిగా కే. శ్రీరాములు (నారి – భేరి), సహాయ కార్యదర్శులుగా ప్రసాద్ (బహుజన వేదిక), నాగేంద్ర (అనంత కళా వేదిక), శరత్ కుమార్ రెడ్డి (అక్షర ప్రభ), కోశాధికారిగా జీ.ఆనంద్ (అక్షయ న్యూస్), కార్యవర్గ సభ్యులుగా సీనియర్ జర్నలిస్టులు సుబ్బయ్య (ప్రజాబాట), సంజీవ రెడ్డి (సాయంకాలం), భూపాలం సతీష్ కుమార్ (వినియోగ దర్శిని), భాస్కర్ (జన సూర్య), భాస్కర్ (మనం), నరసింహ మూర్తి (నలివేటి ఎక్స్‌ప్రెస్), హరికృష్ణ (అనంత సూర్య ), బాలరాజు (జన సూర్య), రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా సిరిసాల సురేష్ (నేషలిస్ట్ హాబ్) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.











### శ్రీ సత్య సాయి జిల్లా నూతన కమిటీ ఇదే..

జిల్లా గౌరవ అధ్యక్షులుగా ఎన్. నారాయణ (రాయల్ న్యూస్ పక్షపత్రిక, హిందూపురం), జిల్లా అధ్యక్షులుగా బి. రవీంద్రనాయక్ ( వాయిస్ ఆఫ్ విక్టరీ ఎడిటర్, కదిరి ),జిల్లా ప్రధాన కార్యదర్శిగా కే.ఎన్. నాగరాజు (పల్లె జీవనం మాసపత్రిక ఎడిటర్ మడకశిర), జిల్లా ఉపాధ్యక్షులుగా సాకే శ్రీనివాసులు (ఎడిటర్ జనతరంగం డైలీ ధర్మవరం), కోలా బ్రహ్మయ్య (సంధ్యవేళ సాయంకాలం ఎడిటర్, కదిరి), జాయింట్ సెక్రెటరీగా పి. మల్లిక (జాబిలి మాసపత్రిక ఎడిటర్, పెనుగొండ), కోశాధికారిగా పి. మహబూబ్ బాషా (ఆంధ్ర ప్రతి దినపత్రిక సబ్ ఎడిటర్, కదిరి)ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో ఏపీడబ్ల్యూజేఎఫ్ గౌరవ అధ్యక్షులు తలారి రామాంజనేయులు, జిల్లా నాయకులు డాక్టర్ సూర్య, సీనియర్ జర్నలిస్టులు ఆజాద్, సుబ్బయ్య, శంకరప్రసాద్, బాబ్జాన్, సురేష్, శ్రీరాములు, ఓ. భాస్కర్, డాక్టర్ ఉద్దండం చంద్ర శేఖర్, రామ్మూర్తి, సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## శాప్ ఛైర్మన్ రవినాయుడు ని, శాప్ ఎండీ భరణి ఐఎఎస్ ని కలిసిన ఎమ్మెల్యే

### -ఇండోర్ హాల్, స్క్వాష్ కోర్టు నిర్మించాలని విజ్ఞప్తి
### -సానుకూలంగా స్పందించిన శాప్ ఛైర్మన్ రవినాయుడు

అనంతపురం, కదిలించే వార్త, ఆగస్టు 19 :

అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో క్రీడల్ని, క్రీడాకారులను ప్రోత్సహించే దిశగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అడుగులు వేస్తున్నారు. ఇందులో భాగంగా విజయవాడలో ఆయన శాప్ ఛైర్మన్ రవినాయుడు ని, శాప్ ఎండీ భరణి ఐఎఎస్ ని కలిశారు. నియోజకవర్గంలోని యువత, క్రీడాకారుల్లో క్రీడా ప్రతిభను ప్రోత్సహించేందుకు, వారికి మెరుగైన క్రీడా మౌలిక వసతులు, శిక్షణా సదుపాయాలు కల్పించాల్సిన అవసరం ఎంతగానో ఉందని వివరించారు. ఈ నేపథ్యంలో భారత ప్రభుత్వం అమలు చేస్తున్న 'ఖేలో ఇండియా' పథకం కింద అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో మల్టీపర్పస్ ఇండోర్ హాల్ మరియు స్క్వాష్ కోర్టు నిర్మాణానికి



అవసరమైన చర్యలు చేపట్టాలని కోరారు. ప్రతిపాదిత మల్టీపర్పస్ హాల్ మరియు స్క్వాష్ కోర్టు ద్వారా స్థానిక యువత, క్రీడాకారులు నిత్య శిక్షణ పొందడంతో పాటు వివిధ స్థాయి పోటీల్లో పాల్గొని తమ క్రీడా నైపుణ్యాలను మరింతగా మెరుగుపరుచుకునే అవకాశం లభిస్తుందన్నారు. అదేవిధంగా యువతలో ఆరోగ్యకరమైన జీవనశైలిని, క్రమశిక్షణను, క్రీడాస్ఫూర్తిని పెంపొందించడంలో ఈ సదుపాయాలు ఎంతో దోహదపడతాయన్నారు. అర్బన్ నియోజకవర్గంలో అనువైన స్థలాన్ని గుర్తించి మల్టీపర్పస్ హాల్, స్క్వాష్ కోర్టు నిర్మాణానికి సంబంధించిన సమగ్ర ప్రతిపాదనను సిద్ధం చేసి... ఖేలో ఇండియా పథకం కింద అవసరమైన చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. వీటిని నిర్మాణానికి కావాల్సిన నిధులను మంజూరు చర్యలు తీసుకోవాలని కోరారు. దీనిపై శాప్ ఛైర్మన్ రవినాయుడు సానుకూలంగా స్పందించారు. మల్టీపర్పస్ ఇండోర్ హాల్, స్క్వాష్ కోర్టు నిర్మాణానికి తగిన చర్యలు తీసుకుంటామన్నారు.



# సీఎం చంద్రబాబు కి ఎమ్మెల్యే దగ్గుపాటి నూతన ఎమ్మెల్సీ దళవాయి రమాదేవి కృతజ్ఞతలు

### -ముఖ్యమంత్రి చంద్రబాబు ని ప్రత్యేకంగా కలిసిన ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ





అనంతపురం, కదిలించే వార్త, ఆగస్టు 19 :
ఒక సామాన్య క్లస్టర్ ఇంచార్జ్ కు ఎమ్మెల్సీగా అవకాశం కల్పించినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబుకు కి అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, నూతన ఎమ్మెల్సీ దళవాయి రమాదేవి కృతజ్ఞతలు తెలిపారు. వడ్డెర సామాజిక వర్గానికి చెందిన రమాదేవిని ఎమ్మెల్సీగా ప్రకటించిన నేపథ్యంలో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మరియు రమాదేవి దంపతులు, ముఖ్యమంత్రి చంద్రబాబు ని ప్రత్యేకంగా కలిశారు. తనకు ఎమ్మెల్సీగా అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి రమాదేవితో పాటు ఆమె భర్త టీడీపీ బీసీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి దళవాయి వెంకటనారాయణ కృతజ్ఞతలు తెలిపారు. తనపై నమ్మకం ఉంచి ఎమ్మెల్సీగా అవకాశం కల్పించడంపై ఆమె సంతోషం వ్యక్తం చేశారు. అనంతపురం నియోజకవర్గంలోని టిడిపి క్లస్టర్ ఇంచార్జ్, వడ్డెర సామాజిక వర్గానికి చెందిన మహిళకు ఎమ్మెల్సీగా అవకాశం కల్పించినందుకు... ముఖ్యమంత్రికి ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ కూడా కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యే తో పాటు జిల్లాలో ప్రజా ప్రతినిధులు అందరితో కలిసి సమన్వయంతో పని చేయాలని ఈ సందర్భంగా ఎమ్మెల్సీ రమాదేవికి ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీలో కష్టపడ్డ వారికి పదవులు వస్తాయి అని చెప్పడానికి ఇది ఒక నిదర్శనమని అన్నారు. ఒక సామాన్య బీసీ మహిళకు ఎమ్మెల్సీ పదవి రావడం అన్నది చిన్న విషయం కాదని.. తెలుగుదేశం పార్టీతోనే ఇది సాధ్యమని అన్నారు. అనంతపురం జిల్లాకు చెందిన బీసీ మహిళలకు ఎమ్మెల్సీ అవకాశం అందించడంపై సింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ హర్షం వ్యక్తం చేశారు. మరోవైపు నూతన ఎమ్మెల్సీ రమాదేవి మాట్లాడుతూ ప్రభుత్వానికి మంచి పేరు వచ్చే విధంగా పనిచేస్తానని చెప్పారు. తనపై నమ్మకంతో ఇచ్చిన పదవికి కచ్చితంగా న్యాయం చేస్తానని ఆమె తెలిపారు.

# బిసిల పక్షపాతి తెలుగుదేశం పార్టీ

### -నవోదయ కాలనీలో ప్రజలకు కూటమి ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమంపై వివరణ
### -కార్యక్రమంలో పాల్గొన్న అనంతపురం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అబ్జర్వర్ దేవేంద్రప్ప





అనంతపురం, కదిలించే వార్త, ఆగస్టు 19 :
తెలుగుదేశం పార్టీ బీసీల పక్షపాతి అని అనంతపురం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అబ్జర్వర్, కురుబ కార్పొరేషన్ చైర్మన్ దేవేంద్రప్ప పేర్కొన్నారు. అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సూచనల మేరకు నగరంలోని నవోదయ కాలనీలో నిర్వహించిన 'ఇంటింటికీ కూటమి ప్రభుత్వం' కార్యక్రమంలో అనంతపురం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అబ్జర్వర్ దేవేంద్రప్ప పాల్గొన్నారు. టిడిపి నగర అధ్యక్షుడు సుధాకర్ యాదవ్, క్లస్టర్ ఇంచార్జ్ సాకే లక్ష్మీనరసింహ, టిడిపి నగర ప్రధాన కార్యదర్శి ఫిరోజ్ అహ్మద్, టిడిపి రాష్ట్ర కార్యదర్శి సంగా తేజస్విని, టిడిపి నాయకులతో కలిసి 24వ డివిజన్, నవోదయ కాలనీలోని ప్రతి ఇంటికి వెళ్లి కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ నేతృత్వంలో ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల ద్వారా ప్రజలకు కలుగుతున్న ప్రయోజనాలను వివరించారు. అదేవిధంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 34శాతం రిజర్వేషన్లు కల్పించేలా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు తీసుకున్న కీలక నిర్ణయాన్ని ప్రజలకు వివరించారు. బీసీలకు రాజకీయంగా మరింత ప్రాతినిధ్యం, అవకాశాలు కల్పించాలనే ఉద్దేశంతో కూటమి ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం బీసీలకు సామాజిక, రాజకీయ సాధికారతకు మరింత బలం చేకూరుస్తుందని దేవేంద్రప్ప తెలిపారు. అనంతపురం నగర అభివృద్ధికి ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ప్రత్యేకంగా దృష్టి సారించి చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాలను కూడా ప్రజలకు వివరించారు. నగరంలో మౌలిక వసతుల మెరుగుదల, రహదారులు, డ్రైనేజీ, తాగునీరు తదితర ప్రజా సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే చేస్తున్న కృషిని వివరించారు. కూటమి ప్రభుత్వం బీసీల సంక్షేమం, అభివృద్ధి, రాజకీయ సాధికారతకు పెద్దపీట వేస్తూ ముందుకు సాగుతోందని, ప్రజల సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామని దేవేంద్రప్ప పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ డైరెక్టర్లు పోతుల లక్ష్మీ నరసింహులు, పరమేశ్వర్, టిడిపి నాయకులు సరిపూటి రమణ, కృష్ణ కుమార్, మారుతి కుమార్ గౌడ్, జగదీశ్, పవన్, రమేష్, భరత్, విజయ్, పోతులయ్యా, ఎర్రిస్వామి, నారాయణస్వామి, అమర, చందు, జైనుభి తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా ఎకో-సినర్జీ--2026..

### -అనంత ప్రధాన వీధుల్లో యువత భారీ ర్యాలీ..
### - నీరు, చెట్లు, పర్యావరణ సంరక్షణపై సందేశం






అనంతపురం, కదిలించే వార్త, ఆగస్టు 19 : ప్రకృతి, పర్యావరణం, నీటి వనరుల పరిరక్షణ, పచ్చదనం పెంపే లక్ష్యంగా నేచర్ వెల్ఫేర్ కౌన్సిల్ (ఎన్‌డబ్ల్యూసీ) అనంతపురం జిల్లా ఆధ్వర్యంలో జిల్లా చైర్మన్ తోట సూర్య ప్రకాష్ రెడ్డి ఆధ్వర్యంలో అలెగ్జాండర్ లగ్జరీ హోటల్‌లో ఎకో-సినర్జీ--2026 ఎలైట్ పీపుల్ మీట్ నిర్వహించారు.అనంతరం ఆర్ట్స్ కళాశాల నుంచి సప్తగిరి సర్కిల్ వరకు సుమారు 1,500 మంది యువతతో గ్రీన్ మార్చ్ నిర్వహించి చెట్లను కాపాడాలి, నీటిని సంరక్షించాలి, ప్రకృతిని రక్షించాలనే సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లారు.కార్యక్రమంలో ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్ అధికారులు నీలవేణి, గౌతమి అడవుల సంరక్షణ, మొక్కల పెంపకం, పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించారు.ఎన్‌డబ్ల్యూసీ జాతీయ చైర్మన్ రాహుల్ ద్వివేది, రాష్ట్ర చైర్మన్ అంబటి నవ కుమార్, ఎకాలజీ డైరెక్టర్ మల్లారెడ్డి, ఆర్‌ఎస్‌ఎస్ ప్రతినిధి హిమాకర్, ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ ప్రతినిధి రవిశంకర్, తెలంగాణ రాష్ట్ర చైర్మన్ రామ్ చౌదరి, బీజేపీ నాయకులు లలిత్ కుమార్, డిస్కవరీ అనంతపురం అనిల్, ఫార్మసీ కాలేజీ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పద్మనాభ రెడ్డి పాల్గొన్నారు.ఎన్‌డబ్ల్యూసీ ఆధ్వర్యంలో మొక్కల పెంపకం, అడవులు--జీవ వైవిధ్య పరిరక్షణ, భూగర్భ జలాలు--వర్షపు నీటి సంరక్షణ, ప్లాస్టిక్ వినియోగం తగ్గింపు, సేంద్రీయ వ్యవసాయంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమ విజయానికి జిల్లా డైరెక్టర్లు డా. పోగుల నాగేంద్ర బాబు,శైలజ కుమారి, కొండారెడ్డి, కోఆర్డినేటర్లు కురుగుంట మనోహర్, అఖిల్ తోట, జిల్లా బోర్డు సభ్యుడు సాయి, రివర్స్ బోర్డు సభ్యుడు వలి, క్లైమేట్ ఎడ్యుకేషన్ బోర్డు సభ్యులు వీరేష్, పార్థసారథి, మంజుల, శరణ్య, తాడిపత్రి అసెంబ్లీ కోఆర్డినేటర్ గౌస్, గుంతకల్లు అసెంబ్లీ కోఆర్డినేటర్ మారుతి యాదవ్, ప్రోగ్రామ్ కోఆర్డినేటర్లు శివ యాదవ్, వీరేష్ తదితరులు కృషి చేశారు.భవిష్యత్‌లో ప్రభుత్వ శాఖలు, విద్యాసంస్థలు, యువత, రైతులతో కలిసి పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహిస్తామని ఎన్‌డబ్ల్యూసీ ప్రతినిధులు తెలిపారు.

# దేశంలోని అన్ని కోర్టుల తీర్పులను, వెబ్సైట్లలలో దేశ అధికార భాష హిందీ, సంబంధిత రాష్ట్రాల అధికార భాషలను ఉపయోగించే విధంగా ఆదేశాలు జారీ చేయాలని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి కె. సూర్యకాంత్కు విన్నవించిన కేంద్ర ప్రభుత్వ సహకార, భూవిజ్ఞాన మంత్రిత్వ శాఖ హిందీ సలహాదారుడు, హిందీ సేవాసదజన్ వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి, హిందీ ప్రచారసభ హైదరాబాద్ జనరల్ సెక్రటరీ ఎన్. గైబువల్లి




అనంతపురం, కదిలించే వార్త, ఆగస్టు 19 :
భారతదేశపు అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు నందు దేశంలోని అన్ని హైకోర్టులు, జిల్లా కోర్టులు, సివిల్, క్రిమినల్ కోర్టులు మరియు వివిధరకాల కోర్టులలో కేసుల సంబంధించిన తీర్పులు మరియు కోర్టు వెబ్సైట్లలలో ఇంగ్లీష్ పాటు దేశ అధికార భాష హిందీ దేశంలోని ఆయా రాష్ట్రాల అధికార భాషలను ఉపయోగించే విధంగా దేశంలోని అన్ని రకాల కోర్టులకు ఆదేశాలు జారీ చేయాలని కేంద్ర ప్రభుత్వ సహకార మరియు భూవిజ్ఞాన మంత్రిత్వ శాఖ హిందీ సలహాదారుడు, హిందీ సేవాసదన్ వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి మరియు హిందీ ప్రచారసభ జనరల్ సెక్రటరి ఎస్.గైబువల్లి భారతదేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్ట్ ప్రధాన న్యాయమూర్తి జస్టీస్ సూర్యకాంత్ కి ఈమెయిల్ మరియు పోస్ట్ ద్వార వినతిపత్రం పంపించడంతో పాటు పత్రికాముఖంగా విన్నవించడం జరిగినది. ఈ సందర్భంగా ఎస్.గైబువల్లి మాట్లాడుచూ కోర్టు కేసులకు సంబంధించిన తీర్పులు, వెబ్సైట్స్‌లో దేశ అధికార భాష హిందీ మరియు ఆయా ఆయా రాష్ట్రాలలోని అధికార భాషలను ఉపయోగించడం వలన భారతదేశంలోని అన్న వర్గాలలోని ప్రజలకు మరియు సామాన్యులకు కూడ న్యాయ వ్యవస్థ మీద అవగాహనతోపాటు అర్థం చేసుకొనే అవకాశం కల్పించినట్లవుతుందని తెలిపారు. న్యాయవ్యవస్థ మీద నమ్మకం పెంపొందించడానికి ఇది ఒక మార్గమని తెలిపారు. కావున భారతదేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్ట్ ప్రధాన న్యాయమూర్తి దేశంలోని అన్ని కోర్టులకు సంబంధించిన అధికారులకు దేశ అధికార భాష హిందీ మరియు ఆయా ఆయా ప్రాంతాల సంబంధించిన రాష్ట్రాల అధికార భాషలను న్యాయవ్యవస్థలో అమలు అయ్యేవిధంగా ఆదేశాలు జారీ చేయాలని విన్నవించడం జరిగినది.







# సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రపంచ మానవతా దినోత్సవం పురస్కరించుకొని వృద్ధులకు చీరలు పంపిణీ

అనంతపురం, కదిలించే వార్త, ఆగస్టు 19 : శ్రావణమాసం పండుగల మాసం ఈ పండుగలు మాసంలో ముఖ్యంగా వరలక్ష్మి వ్రతం మరియు ప్రపంచ మానవత్వ దినోత్సవం నుదృష్టిలో ఉంచుకొని వృద్ధులు ఆనందంగా జరుపుకోవాలని కొత్త వస్త్రాలను ధరించాలని సద్దుదేశంతో సాయి ట్రస్ట్‌ఆధ్వర్యంలో అమ్మ ఒడి వృద్ధాశ్రమంలోని వృద్ధులకు చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా దాత కమలాకర్ గాంధీమాట్లాడుతూ సాయి ట్రస్ట్ సేవలు అభినందనీయమని ముఖ్యంగా వృద్ధులకు, చివరి వీడ్కోలు ఘనంగా నిర్వహిస్తున్నారని వారికి గౌరవప్రదంగా అంతిమ సంస్కారం చేయడమే కాకుండా వారి పేరుతో సొంత వారు కూడా చేయ విధంగా పిండి ప్రదానం చేస్తున్నారని ఈరోజు వృద్ధాశ్రమలను వృద్ధులకు చీరలు పంపించడం అభినందనీయమని ఆయన అన్నారులి. సాయి అధ్యక్షుడు డాక్టర్ విజయ సాయికుమార్ మాట్లాడుతూ వృద్ధాప్యం శాపం కాదని ఇది ఎంతో ఆనందంగా ప్రశాంతంగా జీవితం గడిపే సమయం అని ప్రతి నిత్యము భగవంతుని ఆరాధన, నామాస్మరణతో జరపాలని గడపాలని ,ఈ వాసవి వృద్ధాశ్రమంలో చక్కటి వాతావరణం లో చక్కటి పసరులతో నిర్వహిస్తున్నారని ఇక్కడ ప్రశాంతమైన వాతావరణంలో ఎటువంటి మానసిక ఒత్తిడి లేకుండా ప్రశాంతంగా చివరి వానప్రస్తాశ్రమం గడపాలని ఆయన వృద్ధులను కోరారు ఈ కార్యక్రమానికి బెంగళూరుకు చెందిన జైన్ యూనివర్సిటీ ప్రొఫెసర్ సప్తగిరి మరియు వారి సతీమణి దీప ఆర్థిక సాయం చేస్తున్నారని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో సాయి సభ్యురాలు దాతలు కళావతి, కమలాకర్ గాంధీ రాఘవేంద్ర నరేష్ రాజేంద్ర తదితరులు పాల్గొన్నారు





Printed, Published, Owend by Neeruganti Shashikala& Printed at Sreenivasa Offset Printers D.No 12-73-A, Sai Nagar, Anantapur (Dt)APTEL/RNI NO/2021/81405 & Published at D. NO. 12-73-A, Sai Nagar. Anantapur . ANANTAPUR (Dt).(A.P) Editior Neeruganti Shashikala Cell : 6303427710